కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో ముమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :02, సంచిక : 355 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం ఏప్రిల్ 03, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..

- ప్రధానిపై సీఎం రేవంత్ కామెంట్స్
- మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి?
- ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జన
- పోరు గర్జనలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**న్యూఢిల్లీ,2(తెలుగు వెలుగు):** బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. **రాహుల్ మాట ప్రకారం...** బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి

వివరాలు 2లో

## లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

- చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(తెలుగు వెలుగు):** వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970



నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు.

వివరాలు 2లో

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

- నేటికి వాయిదా వేసిన హైకోర్టు



**హైదరాబాద్,2(తెలుగు వెలుగు):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్ట్ షాక్ ఇచ్చింది. రేపటి వరకు హెచ్సీయూ సమీపంలోని కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిలో చెట్లు కొట్టివేయరాదని

వివరాలు 2లో

## నియోజకవర్గానికి లక్ష మంది తరలింపు

- రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్ సూచన



**గజ్వేల్,2(తెలుగు వెలుగు):** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్య నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు– చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో

వివరాలు 2లో



## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

- కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధం
- లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ

**రాయపూర్,2(తెలుగు వెలుగు):** తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని,కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధంగా ఉన్నామని, మావోయిస్ట్ కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. దీనిని బట్టి చూస్తే ఇటీవలి వరుస ఎదురు దెబ్బలతో డీలాపడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా

వివరాలు 2లో

## పలు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం : వాతావరణశాఖ




2లో

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

- ఏప్రిల్ 30 వరకు పెంచుతే ఆదేశాలు

**హైదరాబాద్, 2(తెలుగు వెలుగు):** తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది.

వివరాలు 2లో






## ప్రొఫెసర్లపై లాఠీచార్జీ బాధాకరం

- రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్‌పాలన

**హైదరాబాద్,2(తెలుగు వెలుగు):** విద్యావంతులైన ప్రొఫెసర్ల లాఠీచార్జ్ చేయడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత నాలుగు రోజుల నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయం శాంతియుతంగా నిరసన చేపట్టిన ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని రేవంత్ రెడ్డి సోకాల్డ్ ప్రజాపాలన తలపిస్తుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ

వివరాలు 2లో

## ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- పౌర విమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం

**న్యూఢిల్లీ, 2(తెలుగు వెలుగు):** ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసేందుకు తలపెట్టిన ఎయిర్‌పోర్టు నిర్మాణానికి పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకరించింది. భారత ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు రావడంపై జిల్లా వాసుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకు రావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పరిగణలోకి తీసుకుంది. పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించింది.



పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం, పౌర టర్మినల్, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ , ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఏఐఎఫ్ డైరెక్టర్ లేఖ రాసింది. మరోవైపు.. వరంగల్ నగర సమీపంలోని మామూనూరు ఎయిర్‌పోర్టు

వివరాలు 2లో

## తక్కువ కాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

- భూముల కాపాడటంలో బీఆర్ఎస్ ఎంతో శ్రమించింది
- రేవంత్‌కు పాలన చేతకావడం లేదు : ఎమెల్సీ కవిత

**హైదరాబాద్,2(తెలుగు వెలుగు):** సీఎం రేవంత్ పాలన ఎవరికి అర్థం కావడం లేదని.. ఇంత తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న సీఎం ఆయనే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు. బుధవారం ఆమె మీడియాలో మాట్లాడుతూ హైదరాబాద్ హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు



వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం

వివరాలు 2లో

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చ నడుస్తున్న ఈ భూమి వివాదంపై వాటా ఫౌండేషన్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది. ఈ భూమిలో ప్రభుత్వ వేలాన్ని నిలిపివేయాలని, వన్యప్రాణులకు ఆవాసమైన ఆ స్థలాన్ని జాతీయ పార్కుగా ప్రకటించాలని ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. ఈ పిల్ పై బుధవారం హైకోర్ట్ విచారణ చేపట్టింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ బుల్డోజర్లను ఉపయోగించి చెట్లను నరికివేస్తోందని పిటిషనర్ తరపున న్యాయవాది వాదించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ భూమిని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీ వేయాలని అన్నారు. ప్రభుత్వం ఆ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం చెట్లు కొట్టివేసి, ఆ స్థలంలో ఉన్న ఎన్నో వన్యప్రాణుల ప్రాణాలను రిస్క్ లో పెట్టిందన్నారు. ఇరువైపులా వాదనల అనంతరం కంచ గచ్చిబౌలిలో భూమిలో 24 గంటల పాటు ఎలాంటి పనులు చేపట్టరాదని తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేస్తూ.. విచారణ రేపటికి వాయిదా వేసింది హైకోర్ట్.

## నియోజకవర్గానికి లక్ష మంది తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజి రెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి)

పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి, విమాన సర్వీసుల పునరుద్ధరణకు అడ్డంకులు తొలగిపోయిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్టు ఉండకూడదనే నిబంధన రద్దయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (హెచ్ఏఐఎల్)ను నిర్వహిస్తున్న జీఎంఆర్ సంస్థతో ఒప్పందం అనంతరం ఈ నిర్ణయం జరిగిందని పేర్కొన్నది. రాష్ట్రంలో మరో రెండు విమానాశ్రయాలు నిర్మాణం కానుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రొఫెసర్లపై లాఠీ-చార్జీ బాధాకరం

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు, వారికి మద్దతుగా నిలిచిన ప్రొఫెసర్లపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. పచ్చని అడవిని నాశనం చేయొద్దని శాంతియుతంగా నిరసనకు దిగిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడం సరికాదన్నారు. రేవంత్ సర్కార్ వల్ల ఏ వర్గం ప్రశాంతంగా లేదని విమర్శించారు. మొన్నటి నుంచి మూసీ పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్.. ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ భూముల రక్షణకు అన్ని వర్గాల ప్రజలు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ముగిసిన పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 2(తెలుగు వెలుగు):** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

## మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు.**అయిననూ హస్తిన పోయి రావలె...** 'మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ (మోదీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడింది. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

## లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

## పలు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం : వాతావరణశాఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 2(తెలుగు వెలుగు):** మధ్య మహారాష్ట్ర దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర దాని సమీప ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరీన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఇవాళ(బుధవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురవనుండగా.. వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. ఆవర్తనం, ద్రోణి ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలోని కొన్ని జిల్లాలలో గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం గరిష్టంగా ఆదిలాబాద్‌లో 41 కనిష్టంగా రామగుండంలో 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మంగళవారం తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయింది.

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.


## మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై ఆంక్షలు

**• ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, ఏప్రిల్ 2(తెలుగు వెలుగు):** మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అక్కడ అనేకులను ఖాళీ చేయించిన ప్రభుత్వం తాజాగా మూసీ పరిసరాల్లో నిర్మాణాల నియంత్రణకు చర్యలు చేపట్టింది. మూసీ పరిసరాల్లో ప్రణాళికా రహిత నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జేఎండీ, డీటీసీపీ, జీహెచ్ఎంసీ చీఫ్ ఎ÷-లానర్, హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. మూసీకి 50 మీటర్ల వరకు బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. 50 నుంచి 100 మీటర్ల వరకు కొత్తగా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. మాస్టర్ ఎలాన్ ఖరారయ్యే వరకు, కమిటీ- క్లియర్ చేసేంత వరకు ఏవిధమైన కొత్త అనుమతులు ఇవ్వకూడదని ప్రభుత్వం ఆదేశించింది. మూసీకి 100 మీటర్ల వరకు ప్రభుత్వ పనులు చేపట్టాలన్నా ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసింది.

## తక్కువ కాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)



మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారన్నారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని గుర్తుచేశారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..? ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి అని కవిత సూచించారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో మై హెూమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో వాస్తవం లేదన్నారు. మై హెూమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలని అన్నారు.



# సన్న బియ్యం పంపిణీ

**జిన్నారం:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల్ గడ్డపోతారం మున్సిపాలిటీ గడ్డ పోతారం చెట్ల పోతారం లో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ మరియు ఎన్ఎంఆర్ యువసేన సీనియర్ నాయకులు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, నిరుపేదలకు సైతం సన్న బియ్యం అందించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. గడపతారం చెట్లపోతారు మల్లి నగర్ మరియు వివిధ కాలనీలో వాసులు రేషన్ బియ్యం లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె కృష్ణ మోహన్,బి రాములు,కె సత్యనారాయణ, బి యాదగిరి,నర్సింలు,పి నవీన్ కుమార్,పట్నం సత్తయ్య,శ్రీనివాస్,రేషన్ డీలర్ల, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు రావాలి: మాజీ ఎమ్మెల్యే కే రత్నం





**తెలుగు వెలుగు ఏప్రిల్ 2:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడా పోటీలలో పాల్గొనాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు, బుధవారం మోకిలా మాస్టర్ మైండ్ పాఠశాల మొదటి వార్షికోత్స కార్యక్రమంలో అయిన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు తమ వరకు నచ్చిన క్రీడా పోటీలను ఎంచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మాస్టర్ మైండ్ పాఠశాలల చైర్మన్ రాజు సంఘాని మాట్లాడుతూ మాస్టర్ మైండ్ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులకు సంస్కృతిగా క్రీడా పోటీలలో పాల్గొనిలా తీర్చిదిద్దామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ పాఠశాల డైరెక్టర్ రవి యాదవ్, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ,శంకర్పల్లి మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, మండల బిజెపి పార్టీ నాయకులు బయన్న, పరమేశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, వాసుదేవ్ కన్నా, ప్రభాకర్ రెడ్డి, రాములు గౌడ్, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



నందిగామ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ గోదాదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో దంపతి సమేతంగా పాల్గొన్న శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్ మరియు రాజు గౌడ్ గారు.ఈ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన కాట శ్రీనివాస్ గౌడ్ మరియు రాజు గౌడ్ గారిని నందిగామ విక్రమ్ గౌడ్ గారు హృదయపూర్వకంగా స్వాగతించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విక్రమ్ గారు మాట్లాడుతూ జనం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండడానికి ఈ స్వామి వారి కళ్యాణ వేడుక నిర్వహించడం జరిగింది అన్నారు.ఈ వేడుకలో సింగర్ నల్లగొండ గద్దర్ గారు తన పాట పాడి అందర్నీ అలరించారు.

# బీసీ పోరు గర్జనలో జగదీశ్వర్ గౌడ్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో చేపట్టిన 'బీసీ పోరు గర్జన' కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి మంత్రులు,ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..హలో బీసీ.. చలో ఢిల్లీ..బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో కూడా ఆమోదించాలని,బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో చేపట్టిన 'బీసీ పోరు గర్జన' కార్యక్రమంలో భాగంగా మంత్రులు .పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ ,టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,రాజ్యసభ సభ్యులు.అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇంచార్జ్ లు,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ నాయకులు,కార్యకర్తలతో కలిసి జంతర్ మంతర్ వద్ద 'బీసీ పోరు గర్జన' కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ధర్నా కార్యక్రమంలో పాల్గొనే ముందు ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీఆర్.అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నాయకులతో కలిసి పాల్గొన్ని డాక్టర్.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు..ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ ముదిరాజ్,సయ్యద్ గౌస్,గిరి,యువ నాయకులు అభిషేక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే గాంధీని ఆహ్వానించిన కృషి నగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కృషినగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు బుధవారం రోజున తన నివాసంలో కలిసి ఆహ్వానించారు.మరియు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కూడా ఆహ్వానం అందించారు.స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆకాక్షించారు. కాలనీలో మొదటి సారిగా స్వామి వారి కళ్యాణం నిర్వహింస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు.ఉదయం 6 గం నుండి పూజ కార్యక్రమాలు చేపడుతున్నామని,అలాగే మధ్యాహ్నం 12 గంటలకి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాలనీ వాసులు పిలుపునిచ్చారు.ఆహ్వానించినా వారిలో బి బ్లాక్ సభ్యులు అధ్యక్షులు గున్నాల అనిల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సిద్దన్నగారి యాదవరెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేష్, కోశాధికారి శరత్ కుమార్, మాల కొండయ్య, పవన్ కుమార్, సంతోష్ కుమార్, ఆదినారాయణ, శ్రీనివాసులు, గోపాలకృష్ణ, ఉదయ్, హరి కృష్ణ, కిరణ్ , వికాస్ జి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచి పోయే పథకం సన్న బియ్యం పంపిణీ

- **5వ వార్డు సోలిపూర్ గ్రామ కాంగ్రెస్ నేతలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలన అందిస్తున్నారనీ గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సోలిపూర్ 5 వార్డు గ్రామంలో బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంబించిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యం బదులుగా ఆరు కిలోల సన్న బియ్యం లభిస్తాయని తెలిపారు. సోనియాగాంధీ జాతీయ ఆహార భద్రతా చట్టం తెచ్చినందుకు, ఆమెను "పేదలకు అన్నం పెట్టిన తల్లి అని ప్రశంసించారు. ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సోలిపూర్ 5 వార్డు గ్రామంలో రేషన్ షాపులో గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు సునీల్ కుమార్ పంతులు. సన్న బియ్యం పంపిణీ చేసిన గ్రంథాలయ కమిటీ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు పంతులు సింగపాగ లక్ష్మయ్య మాజీ వార్డు సభ్యులు. సభావాత్ గోపాల్ గ్రంథాలయం కమిటీ డైరెక్టర్ చీపిరి శివరాములు యాదవ్ మాజీ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గడ్డం కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీపిరి వెంకటేష్ యాదవ్ గ్రంథాలయం కమిటీ కోశాధికారి అనిల్ కుమార్ కావలి కృష్ణయ్య మాజీ వార్డు సభ్యులు చీపిరి బాలరాజ్ యాదవ్ రాఘవేందర్ రెడ్డి గడ్డం సత్యనారాయణ యాదవ్ మహేష్ గౌడ్ ఎమ్మార్పీఎస్ జంగయ్య మహేష్ యాదవ్ మాజీ వార్డ్ మెంబర్ చెన్నయ్య సింగపాగ రవి బాబు నాయక్ సింగపాగ యాదయ్య లాలి తౌరియా మేఘ నాయక్ శ్రీకాంత్ గౌడ్ గ్రామస్తులు మహిళలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రాజ్యాధికారి పోరాటయోధుడు సర్దార్ పాపన్న

- **తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలుస్తారు..**





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** బహుజన రాజ్యాధికారి,పోరాట యోధుడు,మొగులయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని ఈరోజు ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ .కొండ సురేఖ ,టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.అది శ్రీనివాస్ శంకర్ తో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారి కృషిని,పోషించిన చారిత్రక పాత్రను స్మరించుకున్నారు,సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న గారు చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని,కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు..లివిశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.లితెలంగాణ స్వయం పాలనలో సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం లభించిందని,స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత,బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ,కేంద్రాల్లో/రాష్ట్రంలో అమలు చేస్తుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,శేఖర్ ముదిరాజ్,గిరి తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా..?

**• ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం హాస్యాస్పదంగా ఉంది • విద్యార్థులు పండగకు వెళ్లి బక్షాలు తేవడం వల్లనే ఇలా జరిగింది అనడం ఎంతవరకు సమంజసం • బయట నుండి ఏ ఇతర పదార్థాలు పాఠశాల లోకి తేకుండా చూడాల్సిన బాధ్యత ఎవరిది? • బాద్యులైన వారిని వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరిభూపాలాచారి డిమాండ్**



**కొందుర్గు:** కొందుర్గు మండలంలోని కస్తూర్బా పాఠశాలలో ఎలుకలు విద్యార్థులను కరవడానికి కారకులైన వారిని వెంటనే విధుల నుండి తొలగించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ కమ్మరిభూపాలాచారి డిమాండ్ చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా సమాదానం ఇవ్వడం పోగా విద్యార్థులు పండగకు వెళ్లి బక్షాలు తేవడం వల్లే ఇలా జరిగిందనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారుబయటినుండి తినుబండారాలు లోనికి తీసుకుని రాకుండా చూడాల్సిన బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. గతంలో కూడా ఇదే పాఠశాల షాద్ నగర్ లో కొనసాగినప్పుడు వర్షాల కారణంగా పాఠశాల తరగతి గదుల్లో నీరు వచ్చి విద్యార్థులు అవస్థలు పడితే అప్పుడు కూడా పాఠశాల బాద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారనివారిపైనే ప్రభుత్వం చట్టపరమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారువిద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని అన్నారు..

# నూతన ఎమ్మెల్సీలను సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఏపీ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు(వెలగపూడి)ఛాంబర్ లో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, బిటి నాయుడు, కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు),పేరాబత్తుల రాజశేఖరం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వీరిని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయ చిన రాజప్ప, రాయదుర్గం,మాచర్ల ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, అనపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఇంకా పలువురు ఎమ్మెల్యేలు,ఎన్డిఏ నేతలు ఉన్నారు.











### పాపన్న గౌడ్ గారి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొన్నా ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఏప్రిల్ 02:** నిరంకుశ రాచరికాలకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయోధుడి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. వందల ఏళ్ల కిందటే రాజకీయ, సామాజిక సమానత్వానికి, సబ్బండ వర్గాలను ఏకం చేసి పోరాటాలను నడిపిన మహనీయుడు సర్వాయి పాపన్నగౌడ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. బహుజన యోధుడికి నివాళులు అర్పించిన వారిలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావు . తదితర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం

**- బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**





ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరమని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మున్సిపాలిటీలోని జ్యోతి నగర్'లో కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఆరు కిలో'ల సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారనుందన్నారు.కాంగ్రెస్ నాయకులను స్థానికులు ఘనంగా సన్మానించారు. పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి గారు, నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ గారు, చంద్రయ్య గారు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి గారు, శ్రీధర్ రెడ్డి గారు, గోపాల్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు గారు, శేఖర్, యువజన నాయకులు బషీర్ గారు, శ్రీను గారు, వాసు గారు, జైరాం గారు, ఢిల్లీ గారు, ప్రసాద్ గారు, సాయి గారు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

## తొర్తిలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

మండలంలోని తొర్తి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాని, ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో తుపాకుల నారాగౌడ్, గరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కుండ సాయన్న (సైకిల్) పెద్ద సాయన్న, బొర్రన్న, వంశీ, రాజు, సాగర్, నాగభూషణం, గంగాధర్, రవీందర్‌లు పాల్గొన్నారు.



# ఏర్గట్లలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం





**తెలుగు వెలుగు(ఏర్గట్ల):** ఏర్గట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం ప్రజలకు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు మహిళలు సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లు BRS ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా మోసం చేశారని ఇప్పుడు రేషన్ కార్డ్ కావాలని అప్లికేషన్ పెట్టుకున్న అర్హులు అయిన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో తప్పిపోయిన సభ్యులను చేర్పించుట జరిగి కొత్త కార్డులు ఇవ్వడం నెలలోపు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగిందని, సన్న బియ్యం ఉచితంగా ఇచ్చి పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజాపాలన అని గత పోయిన ప్రభుత్వం ఆర్థిక నష్టాలతో అప్పుల పాలు చేసిన కానీ ఇచ్చిన మాట ప్రకారం ఇంత మంచి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తు పేద మధ్యతరగతి ప్రజల కడుపు రింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు. ( 2-4-25 )ఈ రోజు ఏర్గట్ల మండల కేంద్రములో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం ఏర్గట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం ప్రజలకు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు మహిళలు సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లు %దీ=హ% ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా మోసం చేశారని ఇప్పుడు రేషన్ కార్డ్ కావాలని అప్లికేషన్ పెట్టుకున్న అర్హులు అయిన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో తప్పిపోయిన సభ్యులను చేర్పించుట జరిగి కొత్త కార్డులు ఇవ్వడం నెలలోపు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగిందని, సన్న బియ్యం ఉచితంగా ఇచ్చి పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజాపాలన అని గత పోయిన ప్రభుత్వం ఆర్థిక నష్టాలతో అప్పుల పాలు చేసిన కానీ ఇచ్చిన మాట ప్రకారం ఇంత మంచి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తు పేద మధ్యతరగతి ప్రజల కడుపు రింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు. ( 2-4-25 )ఏ ర్గట్ల.. తెలుగు వెలుగుఈ రోజు ,(ఏర్గట్ల మండల) నిజామాబాద్ జిల్లా కేంద్రములో సన్న బియ్యం పంపిణీ ప్రారంభంఏర్గట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం ప్రజలకు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు మహిళలు సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లు BRS ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా మోసం చేశారని ఇప్పుడు రేషన్ కార్డ్ కావాలని అప్లికేషన్ పెట్టుకున్న అర్హులు అయిన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో తప్పిపోయిన సభ్యులను చేర్పించుట జరిగి కొత్త కార్డులు ఇవ్వడం నెలలోపు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగిందని, సన్న బియ్యం ఉచితంగా ఇచ్చి పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజాపాలన అని గత పోయిన ప్రభుత్వం ఆర్థిక నష్టాలతో అప్పుల పాలు చేసిన కానీ ఇచ్చిన మాట ప్రకారం ఇంత మంచి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తు పేద మధ్యతరగతి ప్రజల కడుపు రింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు. ( 2-4-25 )ఈ రోజు ఏర్గట్ల మండల కేంద్రములో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం ఏర్గట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం ప్రజలకు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు మహిళలు సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లు BRS ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా మోసం చేశారని ఇప్పుడు రేషన్ కార్డ్ కావాలని అప్లికేషన్ పెట్టుకున్న అర్హులు అయిన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో తప్పిపోయిన సభ్యులను చేర్పించుట జరిగి కొత్త కార్డులు ఇవ్వడం నెలలోపు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగిందని, సన్న బియ్యం ఉచితంగా ఇచ్చి పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజాపాలన అని గత పోయిన ప్రభుత్వం ఆర్థిక నష్టాలతో అప్పుల పాలు చేసిన కానీ ఇచ్చిన మాట ప్రకారం ఇంత మంచి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తు పేద మధ్యతరగతి ప్రజల కడుపు రింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు.

# సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తక ఆవిష్కరణ పంపిణీ కార్యక్రమం ..



**తెలుగు వెలుగు ఏప్రిల్ 2:** ఒక నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం అందజేత సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాలను రాష్ట్రమంతా ఏర్పాటు చేయాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పిలుపునిచ్చారు.బుధవారం రోజున శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ముదిరాజ్ సంక్షేమ సంఘం లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తకావిష్కరణ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కీర్తిశేషులు బీసీ నాయకులు జర్నలిస్టు మందుల నరసింహస్వామి కుమారుడైన శ్రీ నిశాంత్ ఈ పుస్తకాన్ని రచించడం జరిగింది ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహావీరుడు అని పేర్కొన్నారు. మొగల్ కుదుబ్షా చక్రవర్తులు అణగారిన ప్రజలను పీడిస్తూ మాన ప్రాణలను కబళిస్తుంటే పాపన్న గౌడ్ వారిని కాపాడడం కోసమే జీవితం అంతా పోరాటం చేశాడని కొనియాడారు. గీతా కార్మికులకు కీర్తిని అందించి గోల్కొండకు రాజైన పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. శంకర్పల్లి చౌరస్తాలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం పెట్టాలని జిల్లా గౌడ సంఘానికి శంకర్పల్లి మండల సంఘానికి నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జిల్లా గీతా కార్మిక అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీశైలం గౌడ్ రామకృష్ణ గౌడ్ రామకృష్ణ గౌడ్లు మాట్లాడుతూ పాపన్న గౌడ్ పుస్తకాన్ని రాసిన నరసింహస్వామి తనయుడు శ్రీ నిశాంత్ పేరు చిరకాల ఉంటుందని అభినందించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన శంకర్పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులను నరేష్ కుమార్ ను ఎంతో ప్రశంసించారు. సామాజిక కార్యకర్త శృతి మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవిత చరిత్రలలోని సాహసాలను కొనియాడారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మరకత శివలింగ భక్తులు ఆలయ పున నిర్మాణ స్వీకారకులు గా కోటి దీపోత్సవం లో రాష్ట్ర స్థాయి అవార్డు పొందడమే గాక తెలంగాణ ప్రభుత్వం నుండి కూడా ఉత్తమ పురస్కార ప్రతిభా అవార్డును పొందిన సమాజ సేవకుడని కొనియాడారు. టీచర్ కళావతి మాట్లాడుతూ. పాపన్న గౌడ్ చరిత్రలను నేటితరం పిల్లలు అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ జయరాం రెడ్డి జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి కోశాధికారి నరసింహ గౌడ్ సభ్యులు ఏం నాగమణి, మహేందర్ రెడ్డి, కరాటే రవి,పర్వేద , కండక్టర్ రాజు ,మాణిక్యం, మండల గౌడ సంఘం ముఖ్య నాయకులు సత్యనారాయణ గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సట్ట గళ్ళ రాములు గౌడ్, శివశక్తి ప్రెసిడెంట్ సాయి కుమార్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , టీచర్ సామాజిక కార్యకర్త ప్రేమ్ కుమార్ గౌడ్, ముకుందం గౌడ్, పాండు గౌడు, రాంపాల్ , జి నారాయణ గౌడ్, ఆదిత్య, చరణ్ , విద్యార్థులు, పాల్గొన్నారు.

**సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆర్థిక సహాయం,...**

పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన పేరిట ఒక నిరుపేద మహిళకు సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించడంతో , స్పందించిన మండల జిల్లా, గీతా కార్మిక సంఘం నాయకులు శ్రీశైలం గౌడ్, రామకృష్ణ గౌడ్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్ , మరికొందరు మానవత్వంతో ఆర్థిక సహాయం అందించడం విశేషం

## నిధుల కొరత గురించి కంగ్టి మండల ఎంపీడీవోకి వినతి పత్రం అందించిన పంచాయతీ కార్యదర్శులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 02:** నిధుల కొరత వలన ఏప్రిల్ 01. 2025. నుంచి ఆర్థిక పరమైన పనులు మినహించి, మిగత ఆర్థిక భారం లేని పనులు చేస్తాము అని సమాచారం. తమరి సన్నిధికి విన్నపము తెలియజేస్తూపై విషయాలను పురస్కరించుకోని తమరితో మనవి ఏమనగా మేము అనగా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని(33) గ్రామాల పంచాయతి కార్యదర్శులు విన్న వించుకోవడం ఏమనగా గ్రామ పంచాయతిలో పనుల భారం అనగా వేసవికాలం ప్రాధంభమైనందున నీటి కొరత సమస్యలు ఏక్కువగా అయినందున గ్రామపంచాయతిలో ఏలాంటి నిధులు లేనందున ఆర్థిక పరమైన పనులు చేయుటకు మినహాహించి ఆ భారంలేని పనులు యదవిధిగా చేస్తాము అని అన్ని గ్రామాల కార్యదర్శులు తమరితో కోరుచున్నాము. ఇట్టి విషయం తమరు జిల్లా అధికారులకు తెలియజేసీ మాపై ఆర్థిక భారం పడకుండా చేయగలరాని మాయొక మనవి ట్రెజిరిలోన గత కొన్ని నేలలనుంచి బిల్లులు పాస్ కానందున ఒక కార్యదర్శులు సుమారుగా 50,000 నుంచి 200,000/- ల వరకు ఖర్చు చేసినాము, కావువ, మాపై దయతలచి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల సమస్యకు పరిష్కరించాలని కంగ్టి మండలము ఎంపీడీవో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది



**పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ గా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి గారిని నియమించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఈరోజు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక జిల్లా బీఅర్ఎస్ నేతలతో మాజీ ముఖ్య మంత్రి కేసీఅర్ గారు,మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు,బి.ఆర్.ఏస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు సమావేశం అయ్యారు.ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో ఏర్పాటు చేసే భారీ బహిరంగసభకు కే.సి.ఆర్ గారు ది శనిర్దేశం చేశారు.పటాన్చెరు నియోజకవర్గం నుంచి బి.ఆర్.ఏస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి గారిని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు పటాన్చెరు కోఆర్డినేటర్ గా నియముంచడం జరిగింది .బి.ఆర్.ఏస్ పార్టీ ఆవిర్భావించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు గురించి చర్చించారు.ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రతీ ఊరు నుంచి జెండా ఆవిష్కరించి, జనసమీకరణ చేసి సభ ను విజయవంతం చేయాలని వారు కోరారు.వారి తో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు.**



# రోడ్డును తవ్వారు వదిలేశారు... అనే శీర్షికకు అధికారులు స్పందించారు

**● ఇంకెన్ని రోజులు రోడ్డును పూర్తి చేస్తారు... ● కాంట్రాక్టర్ పై మండి పడ్డ జలమండలి అధికారులు. ● 20 మీటర్లు కూడా లేదు 3 నెలల ఇదేమి పని.**

**తెలంగాణా, తెలుగు వెలుగు** రోడ్డును తవ్వారు వదిలేశారు అనే శీర్షికకు జలబండల అధికారులు స్పందించారు ఈ నెల 18వ తేదీన రోడ్డును తవ్వారు వదిలేశారు.. అని శీర్షిక తెలంగాణ తెలుగు వెలుగు పత్రికలో వెలుపడ్డ కథనానికి... అధికారులు రోడ్డును పరిశీలించారు.వాహన దారులు రోడ్డు పైన ఉన్న గుంతలో పడి సచ్చిన పట్టింపు లేదా..అంటూ జల మండలి అధికారులు కాంట్రాక్టర్ పై మండి పడ్డారు. బుధవారం మియపూర్‌లోని ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్డు లో మురుగునీరు పైప్ లైన్ పనులు గత 3 నెలలుగా నత్త నడక గా సాగుతున్న పనులులను జలమండలి అధికారులు మేనేజర్ శిరీష ,డిజిమ్,జీఎం,కలిసి పరిశీలించారు.20 మీటర్లు కూడా లేదు 3 నెలల ఇదేమి పని అన్నారు. పెద్దపని అప చెప్పితే ఎన్ని సంవత్సరాలకు పూర్తి చేస్తారో...? వాహన ధరలు పడుతున్న ఇబ్బందులను ఒక గంట పాటు నిల్చొని పరివేక్షించారు.దీనికి చలించిన మేనేజర్ శిరీష గుంతలు పడ్డ రోడ్డులో రోడ్డు పని ముట్లు తీసు కొని ఆమె స్వయంగా మట్టిని చదును చేశారు.వెంటనే రోడ్డును సకాలంలో పూర్తి చేసి వాహన దారులకు, పాదచారులకు రాకపోకలు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.





అధికారులు పరిశీలిస్తున్న ఫోటో



రోడ్డును తవ్వారు.. వదిలేశారు..

రోడ్డును తవారు వదిలేశారు. అనే శీర్షికకు స్పందన



గత శీర్షికలో వెళ్ళబడిన ఫోటో



## పదవీ ప్రమాణస్వీకారం చేసిన కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి కోర్టు బార్ సోసియేషన్ కు గత నెల 27న జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గం బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఎన్నికైన పి గోవర్ధన్ రెడ్డి మొదటగా పదవీ ప్రమాణం చేశారు. కాగా మొదటిసారి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది కే భీమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏ సుదర్శన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎన్నికైన హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా ఎన్నికైన సైఫుల్ల షరీఫ్ ల చేత సీనియర్ న్యాయవాది రామచంద్రం పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అఖిలారావు, సిహెచ్ అర్చన గౌడ్, కళ్యాణి,తన్నీరు శ్రీకాంత్, రామకృష్ణ, పద్మావతి,భాను ప్రకాష్ లు పదవి ప్రమాణం చేశారు. కోర్టులో వసతులను మరింత మెరుగు పరుస్తామని ,న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తామని బాధ్యతలు స్వీకరించిన అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డిలు తెలిపారు. తమ మీద నమ్మకంతో గెలిపించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరిని కలుపుకుపోతూ కూకట్పల్లి కోర్టు ఔన్నత్యాన్ని పెంచడానికి పాటుపడతామని, నిబంధనల మేరకు తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని తెలిపారు.కాగా ఎన్నికలను సజావుగా నిర్వహించిన చీఫ్ ఎన్నికల అధికారి సుభాష్ గుప్తతో పాటు సహాయ ఎన్నికల అధికారులను కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ మెమొంటోలతో ఘనంగా సత్కరించింది.

## ప్రభుత్వం హెచ్‌సియు విద్యార్థులపై దుర్మార్గంగా వ్యవహరిస్తే ఊరుకోము: జనసేన నాయకుడు ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నగరంలోని హెచ్సీయూ భూములను అమ్మితేనే ఖజానా నిండుతుందా పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వానికి బాధ్యత లేద యూనివర్సిటీ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడం వారిపై కేసులు పెట్టడం దుర్మార్గం అని కూకట్పల్లి నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్ట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులపై చేసిన కేసులు కొట్టివేయాలి, హెచ్ సి యు లో 400 ఎకరాల ఆక్రమణ ఆపివేయాలి, లేనిచో జనసైనికులు ఉద్యమించడం తప్పద నీ హెచ్చరించారు.

## బిజెపి నేత బంద విశ్వేశ్వరరావు అంతిమయాత్రలో పాల్గొన్న జనసేన నత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బీజేపీ సీనియర్ నాయకులు బందా విశ్వేశ్వర్ రావ్ అకాల మరణాన్ని చింతిస్తూ వారి అంతిమయత్రా కార్యక్రమమున కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ పాల్గొని కుటుంబ సభ్యులకు మనోధర్యాని ఇచి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఆయన అంతిమయాత్రలో ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. సంతాపం తెలిపిన వారిలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , పులగం సుబ్బు తదితరులు ఉన్నారు.



# బహుజన చక్రవర్తి సర్దార్ పాపన్న

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ %శ% రోడ్డు వద్ద గల శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంబీసీ చైర్మన్ శ్రీ జేరిపేటి జైపాల్ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి గౌడ సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 315 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నాను అని ,ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని పిఏసి ఆ చైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ , సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారుసమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %–



%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేధ్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు



పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ పోస్టరు ఆవిష్కరణ

**బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మరియు గోకుల్ శ్రీధర్ యాదవ్ గోకుల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు**

బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు యాదవ్ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో బీపీ మండల్ ఫంక్షన్ అవార్డుల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిష్కరణ సమావేశంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఉమ్మడి తెలుగు రెండు రాష్ట్రాల చైర్మన్ మరియు గోకుల్ యూత్ ఫౌండర్ అధ్యక్షులు గోకుల్ నెర్స్ శ్రీధర్ యాదవ్ గోకుల్ యూత్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు గోకుల్ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాలు మరియు యాదవుల హక్కుల కోసం బీసీల హక్కుల కోసం తమ వంతు కృషి చేశారు గోకుల్ యూత్ ఇంజనీరింగ్ కంపెనీ స్థాపించి ఎంతోమంది కార్మికులకు యువతకు ఉద్యోగాలు కల్పించారు ఎంతోమంది యువతి యువకులకు నిరుపేదలకు విద్యా ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించారు గోకుల్ శ్రీధర్ యాదవ్ గారు సంగారెడ్డి జిల్లా విద్యావంతుల వేదిక అధ్యక్షులు పాండురంగారావు యాదవ సంగం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గోకుల్ శివ కుమార్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ అశోక్ నగర్ చంద్ర యాదవ్,



వెంకట్రావు యాదవ్, నందగోపాల్ యాదవ్ పాములేటి యాదవ్ అందెల కుమార్ యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ సాయి యాదవ్ బాలరాజ్ యాదవ్ ఇస్నాపూర్ యాదవ సంఘం అధ్యక్షులు బాలు యాదవ్ ఇస్నాపూర్ యాదవ్ సంఘం వీర్ల కోటేశ్వర్ రావు యాదవ్ ఇస్నాపూర్ యాదవ సంఘం కృష్ణ యాదవ్ అశోక్ నగర్ వెంకట్ రాజు యాదవ్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొని బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భం పురస్కరించుకొని ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో బీసీలందరూ బీపీ మండల్ అవార్డ్స్ ఫంక్షన్ సమావేశం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఉదయం 9 గంటల కు తేదీ 13 ఏప్రిల్ 2025హాజరై విజయం వంతం చేయాలని ప్రతి ఒక్కరికి కోరడం జరిగింది ముఖ్యంగా బహుజన సమాజం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యాదవ సమాజం ముదిరాజులు మున్నూరు కాపు గౌడ్స్ పద్మశాలీలు బీసీలందరూ ప్రత్యేకంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు బీపీ మండల్ బీసీల ఆరోగ్య దైవం మండల కమిషన్ 40 శిఫారసులు చేయడం జరిగింది.బీసీల అభివృద్ధి గురించి రిజర్వేషన్ గురించి పేదరికం నిర్మూలన విద్య వైద్యం ఉపాధి మరియు అన్ని రంగాల్లో బీసీల అభివృద్ధి చెందాలని కోరిన మహనీయుని పేరుతో బీపీ మండల్ అవార్డుల ఫంక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. అవార్డుల ఫంక్షన్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## కెపిహెచ్బి కాలనీలో ఘనంగా సీనియర్ నాయకులు కోదండ రామయ్య జన్మదిన వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీకి చెందిన సీనియర్ నాయకులు కోదండరామయ్య పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వినాయక దేవాలయంలో కెపిహెచ్బి కాలనీ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరసమిల్లి వెంకటేశ్వర రావు, శేఖర్ రెడ్డి, కళ్యాణ్ వర్మ, రాకేష్ రెడ్డి, మస్తాన్, నరేష్, భవాని, భారతి, రమాదేవి పాల్గొన్నారు.

## ఎన్నో ఎల్లుగా నివాసముంటున్న వారికి అనుమతులు ఇవ్వాలి... కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీ లోని సర్వేనెంబర్ 145, 163 లో గల సర్దార్ పటేల్ నగర్, వసంత్ నగర్,భగత్ సింగ్ నగర్ ఫేస్ 1,2, సీబీసీఐడీ ,శిల్పా, ఎన్ ఆర్ ఎస్ ఐ కాలనీ డైమండ్ ఎస్టేట్ పరిధిగల ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిన వేళ బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని కాలనీల అధ్యక్షులతో కలెక్టర్ గౌతంపోట్రుకు స్థానిక కాలనీవాసులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులు గురి చేస్తూ వారి స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోవాలన్నా కూడా ప్రభుత్వ అనుమతి నిరాకరించిన సందర్భంలో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే దీనిపై స్పందించి ప్రజలకు మేలు కలిగేలా చూడాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, నాగిరెడ్డి, హనుమంతరావు, సాంబశివరావు, ప్రభాకర్, రామారావు, శిల్పా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ





**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** దుబాయ్ లోని ఎ స్ జి కె ఇన్ఫ్రా కంపెనీ పార్టనర్స్ తోరటి వి వి సత్యనారాయణ, వెలుగుబంటి గణేష్ కుమార్ సహకారంతో రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి పరిసర ప్రాంతాల్లో నివసించే 6 నిరుపేద కుటుంబాలకి 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, పిల్లలకు పౌష్టికాహారం పంపిణి చేశారు.శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలోని వృద్దులకు భోజనాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమసంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి,తేతలి నారాయణరెడ్డి,చావలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సామాజిక న్యాయం కోసం డిఎస్పి పార్టి జేఏసీ పోరాటం

**కాటారం:** సామాజిక న్యాయం హక్కుల పరివర్తన లో బాగంగా భూపాలపల్లి జిల్లా,కాటారం మండల కేంద్రంలో డి ఎస్ పి పార్టి అభిమానిని కలిసి ఏప్రిల్ 14న డా.విశారదన్ మహారాజ్ చేస్తున్న లక్ష కిలోమీటర్ల రథ యాత్ర గురించి,బిసి,ఎస్సీ, ఎస్టీ జె ఏ సి ఆవిర్భావం గురించి తెలియజేస్తూ ఆహ్వానించడం జరిగింది.అందుకు అనుకూలంగా స్పందించడం జరిగింది. భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్,కాటారం మండల అధ్యక్షులు కొరాళ్ల శ్యామ్,మండల నాయకులు పంగ మహేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కీములు సద్వినియోగ పర్చుకోండి: అదనపు కలెక్టర్ జె అరుణశ్రీ

● ఎల్ఆర్ఎస్ చెల్లింపు, ఆస్తి పన్ను ఎర్లీబర్డ్ ఈనెల 30 వరకు..




**గోదావరిఖని: ఏప్రిల్ 2:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తులు స్వీకరించడానికి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం మెప్మా విభాగంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ (ఎఫ్ఎసి) , అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ, ఇ బి సి ( ఇడబ్లుఎస్ ) కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14 వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో ఓబిఎం ఎంఎస్ వెబ్ సైట్ ( https://tgobmms.cgg.gov.in) లో ధరఖాస్తు సమర్పించి హార్డు కాపీలను నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోలేని వారు నిర్ణీత ప్రోఫార్మా లో ధరఖాస్తు పూరించి ఆధార్, రేషన్ కార్డు / తాజా ఆదాయ ధృవీకరణ పత్రం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం , పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి నేరుగా అందించినా నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రవాణా వాహనాల యూనిట్ల కు ధరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ , వ్యవసాయ రంగ యూనిట్లకు ధరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం , వికలాంగులైతే సదరమ్ ధ్రువీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సిఉంటుందని తెలిపారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ధరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షికాదాయం రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 50వేల లోపు యూనిట్లకు వంద శాతం , లక్ష లోపు యూనిట్లకు 90 శాతం , రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనభై శాతం , నాలుగు లక్షల లోపు యూనిట్లకు డెబ్బది శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు . యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణం గా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్ ఆర్ ఎస్ పథకం గడువు ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ చెల్లించాల్సిన ఛార్జీలపై 25 శాతం రాయితీ కూడా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏప్రిల్ 30 లోగా ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 ఆస్తి పన్ను చెల్లించేవారికి ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద 5 శాతం రాయితీ వర్తిస్తుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హెచ్సియూ భూముల వేలాన్ని ఆపాలి: భూపాల్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



**గోదావరిఖని: ఏప్రిల్ 2:** సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ హాజరై మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబందించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చేందుకు కుట్రలు చేస్తుందని,దీన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తే వాటిని అణచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో విద్యార్థులపై జులుం చేయించింది.దీన్ని నిరసిస్తూ విద్యార్థులకు అండగా సిపిఎం రాష్ట్ర కమిటీ యునివర్సిటీ ప్రధానగేటు ముందు నిరసన చేయడం జరిగింది. పోలీసులు వచ్చి నాయకులపై, విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించి సుమారు 430 మందిని అరెస్టు చేసి కేసులు పెట్టినారని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నేషనల్ మొనిటైజేశన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ భూములు ప్రైవేటు వారికి కట్టబెడితే మేమేం తక్కువ కాదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబందించిన 400 ఎకరాల భూమిని ప్రైవేటు వారికి అప్పచెప్తుందని ఈ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్ లో ఆందోళనలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, రామా చారి, జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య, బిక్షపతి, గణేష్,ఎస్.రవీందర్, నాయకులు తుమ్మల రాజా రెడ్డి, నెర్వట్ల నర్సయ్య, నాగమణి, లక్ష్మా రెడీ,నరహరి తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్



**మంచిర్యాల:** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేర కు మంచిర్యాల జూన్ మంచిర్యాల పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో మంచిర్యాల పోలీస్ ఆధ్వర్యంలో యువత నేరాలు చేయవద్దు... భవిష్యత్తు పాడు చేసుకోవద్దు"అనే నినాదంతో ఏర్పాటుచేసిన యువతకు అవగాహన కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ మంచిర్యాల ఏసిపి ముఖ్య అతిథులుగా హాజరై యువతకు గంజాయి మత్తుపదార్థాలకు బానిసలై జీవితం నాశనం చేసుకోవద్దని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... గంజాయికి, నేరాలకి, ట్రాఫిక్ ఉల్లంఘనలకి, సైబర్ దుర్వినియోగం కి, ర్యాగింగ్ కి, అపరిపక్వ ఉద్వేగం కు ఆత్మహత్యలకు ఎన్ ఓ చెప్పేద్దాం అని మంచి అలవాట్లు నడవడికతో భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలని యువతకు డిసిపి సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయికి బానిసలుగా మారి యువత తన భవిష్యత్ను నాశనం చేసుకుంటోందని, దానివల్ల వారి తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాలన్నారు. మాదకద్రవ్యాలను నిరోధించడానికి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని, వీటి రవాణాలో ఎంతటి వారున్నా ఉపేక్షించమన్నారు. చిన్న పొరపాటు వల్ల జీవితకాలం నాశనమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ఐ కు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## శ్రమ దోపిడి సామాజిక అణిచివేత అంతంకై పోరాడుదాం: సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు



**గోదావరిఖని: ఏప్రిల్ 2:** సిఐటియు జిల్లా విస్తృత స్థాయి సమావేశం గోదావరిఖని శ్రామిక భవన్లో బుధవారం జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి, వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పనిచేస్తున్నదని, అందులో భాగంగా ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే వర్ధంతి నుండి ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు సామాజిక న్యాయం సాధన ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ నేత విమల రణదీవే జయంతి, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించాలని, ఈ సందర్భంగా "సమకాలిన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం- అంబేద్కర్-కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సదస్సులు, సెమినార్లు జిల్లా,పట్టణ,మండల కేంద్రాల్లో నిర్వహించాలని, ఏప్రిల్ 8, 9, 10 తేదీల్లో సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని కార్మికుల్లో, ఉద్యోగుల్లో విరివిగా సేకరించాలని అన్నారు. ఏప్రిల్ 13న జిల్లా కేంద్రాల్లో సామాజిక న్యాయ సాధన బైక్ ర్యాలీలు నిర్వహించాలని, ఏప్రిల్ 14న సిఐటియు అనుబంధ సంఘం సంఘాలు అన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరపాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ ప్రైవేటు కరణ ఆపాలని, కార్పోరేట్, మతోన్మాద విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యంరావు, నాయకులు మెండె శ్రీనివాస్, ఎన్, బిక్షపతి, జి, జ్యోతి, ఎం, రామాచారి, డి, కొమరయ్య, సిపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, చిప్పకుర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థి

● అభినందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి :** పెద్దమందడి మండలం అనకాయపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన కబడి క్రీడాకారిణి ఇస్లావత్ అనూష ఇటీవల బీహార్ లో జరిగిన జాతీయస్థాయి కబ్బడి క్రీడ పోటీలకు ఎంపికైంది ఈ సందర్భంగా బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ంలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి క్రీడాకారిణి అనుషను శాలువాలతో, పుష్పగుచ్చంతో సన్మానించి అభినందించారు మారుమూల ప్రాంతం పిల్లిగుండ్ల తండకు చెందిన రెడ్యా నాయక్ జ్యోతిల కూతురు అనూష.... క్రీడల పై ఉన్న మక్కువతో కఠోర సాధన చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గ్రామీణ స్థాయి విద్యార్థులకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారిస్తే జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును పొందవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ భారతి ఆంజనేయులు నాయక్, వెంకటేష్ నాయక్, గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా కులగణన జరగాలి

● బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
● బీసీల కోసం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం చారిత్రకం
● బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



**హైదరాబాద్:**76 సంవత్సరాల భారత స్వాతంత్రంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు మారుతున్న బీసీ కులాలు అభివృద్ధికి ఆమడ దూరంగా నెట్టి వేయడం బాధాకరమన్నారు. దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం న్యాయం చేయాలని లేని పక్షంలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.బిసి రిజర్వేషన్లపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహాధర్న నిర్వహించారు. ఈ ధర్నాకు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, కోదండరాం, ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య, మాజీ ఎంపీ వి హనుమంత రావు, ఇతర రాష్ట్రాలకు చెందిన 20 మంది ఎంపీలు, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి గణేష్ చారి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రకమన్నారు. ఎలాంటి తనకు బెనుకు లేకుండా వెంటనే నిర్ణయం తీసుకొని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి ఢిల్లీకి పంపడం హర్షదాయకమని తెలిపారు. బీసీ కుల సంఘాల తరపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి పాస్ చేయాలని కోరారు. అలానే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, భారీగా బడ్జెట్ పెంచి, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో రాజకీయాలకతీతంగా బీసీలను ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# జై బాపు, జై భీమ్ జై సంవిధాన్..

# జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర..







**హనుమకొండ, ఏప్రిల్ 2 :** రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో 47, 62, , 63 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కాజీపేట చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి.. దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలను ఐక్యత, సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపర్చింది బిజెపి పార్టీ అని ఆరోపించారు. ప్రపంచం మొత్తం ఆదర్శంగా భావించే మహాత్మా గాంధీని ఆయన సొంత దేశ పాలక పార్టీ నెమ్మదిగా తొలగిస్తోంది. అందుకే కాంగ్రెస్ ముందుకు సాగి బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుతోంది" అని ఆయన అన్నారు. భారత దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కుంటుందని, గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోదీ మార్క్ పాలనా సాగిస్తోంది..రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను ప్రజాస్వామ్య స్ఫూర్తిని బిజెపి పాలకులు కాలరాస్తున్నారు. దేశంలో జటిలప పరిణామాలు సమాజంలో అశాంతిని నెల కొల్పుతూ విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం మత విద్వేషాలను రెచ్చ గొడుతు.. రాజ్యాంగం లౌకికవాదం పై బిజెపి దాడి చేస్తోంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ-రజాలి, తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, మొహమ్మద్ అబూబాకర్, గుంటి కుమారస్వామి, వీరగంటి రవీందర్, జై భీం, జై బాపు జై సంవిధాన్ ఇంచార్జి డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్జర్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, తమ్మిడి మానస, నాగపురి లలిత, అరూరి సాంబయ్య, రంగు సుదీర్, గుంటి స్వప్న, పోగుల శ్రీనివాస్, సిరిల్ లారెన్స్, దొంగల కుమారస్వామి, చీకటి ఆనంద్, బుర్ర బాబు రావు, రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి చొరవతో కరీంనగర్‌కు మహర్దశ:

# మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు...




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 02:** కరీంనగర్ నగరంలో యువకులు, విద్యార్థులు, క్రీడల పట్ల ఆసక్తి ఉండి ప్రావీణ్యం సంపాదించాలన్న ఆలోచనలో ఉన్నారు. అవకాశాలు లేక చాలా రోజులుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిన్న కేంద్ర యూత్, క్రీడల శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయ ను కలవడం జరిగింది. క్రీడాకారులకు అంబేద్కర్ స్టేడియంలో సరైన వసతులు లేవనే విషయాన్ని క్రీడ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సౌకర్యాలు కల్పించాలని వినతి సమర్పించారు. క్రీడా సదుపాయాలు కల్పించాలని కోరుతూ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కి నిధులు విడుదల చేయాలని కోరడం జరిగింది. అంబేద్కర్ స్టేడియంలో క్రీడాకారులు, యువకులు, విద్యార్థుల కోసం 400 మీటర్ల సింథటిక్ ట్రాక్ ను అందుబాటులోకి తేవాలని, రాత్రి సమయంలో కూడ క్రీడలు ఆడిపేందుకు సదుపాయంగా ఉండాలని ఫ్లడ్ లైట్స్, స్టేడియం గ్యాలరీలో పై కప్పు ఏర్పాటు చేయాలని మన్ సుక్ మాండవీయ ను కోరడం జరిగింది. కేంద్ర మంత్రి మన్ సుక్ మాండవీయ పూర్తి స్థాయిలో హామీ ఇచ్చి డీపీఆర్ పంపిస్తే వెంటనే సాంక్షన్ ఇస్తామని బండి సంజయ్ కి హామీ ఇచ్చారు. అందులో మాకు పాల్గొనే అవకాశం కల్పించిన క్రీడా శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయ కి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి కరీంనగర్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు. క్రీడలు మనిషి జీవితంలో ఒక భాగం. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంను కల్పించేవి క్రీడలు. తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ జిల్లా మంచి పేరు రావాలన్నా క్రీడా సదుపాయాలు చాలా ముఖ్యం. 25 కోట్ల రూపాయల నిధులతో స్టేడియంలో సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చినందుకు ఇద్దరు కేంద్ర మంత్రులకు నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు. గతంలో కూడ స్మార్ట్ సిటీలో ఇండోర్ స్టేడియం ఆధునీకరణ, బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం, హాకీ గ్రౌండ్, స్టేడియం చుట్టు లైటింగ్ ఏర్పాటు చేయడం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇతర సౌకర్యాలు అన్ని కూడ బండి సంజయ్ నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. దానికి అదనంగా కూడ ఈ సదుపాయాలు అన్ని ఏర్పాటు చేస్తున్న చక్రవర్తి శుభవార్త అన్నారు. అధికార పార్టీలో కొనసాగుతున్న మంత్రి ఒక వైపు, గత ప్రభుత్వం లో మంత్రి గా పనిచేసిన నాయకులు మరో వైపు నగర మంచి నీటి సదుపాయం విషయంలో తప్పుడు సమాచారం ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కరీంనగర్ నగరంలోని లోయర్ మానేరు డ్యాంలో ప్రజల త్రాగు నీటికి సరిపడా నీటిని నిల్వ ఉంచాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కూడ గతంలో మంత్రిగా ఉన్న నాయకులు పాటించలేదు, ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి దాన్ని పాటించక పోవడం చాలా దారుణం. అమృత్ లో 132 కోట్ల రూపాయలు వెచ్చించి నగరంలో త్రాగు నీటి కోసం కొత్తగా రిజర్వాయర్ నిర్మాణం చేస్తోంది పైపు లైన్లు వేసి సరిపడ మోటార్లు ఏర్పాటు చేస్తోంది గత నాలుగు సంవత్సరాలు ప్రతి రోజు నీరు ఇచ్చిన నగరాన్ని ఈ రోజు ప్రజలు త్రాగు నీటి కోసం ఎదురు చూసేలా చేసిన నాయకులు వీరిద్దరు. ప్రజలకు తాగు నీరు అందించాలనే ఆలోచనలు మరిచి ఇద్దరు ఒకరి పై ఒకరు వాఖ్యలు చేస్కుంటూ... సమస్యను తప్పుదారి పట్టించడం దుర దృష్టకరం. మల్లీ 147 కోట్ల రూపాయల పనులు అమృత్ 2 లో జరుగుతున్నాయి. నగర ప్రజలకు ప్రతి రోజు నీరు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ 1,2 లో నిధులు కేటాయించి నీరు అందిస్తుంటే... త్రాగు నీరు లేకుండా చేస్తున్న నాయకులు ఎవరు. నగర ప్రజలకు వేసవి కాలంలో త్రాగు నీరు అందుబాటులో లేకుండా ఇబ్బందుల్లోకి నెట్టిన నాయకులు సమాదానం చెప్పాలని డిమాండ్. దిగువకు నీరు విడుదల చేస్తున్నా ఇద్దరు నాయకులు పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు. నీళ్లు దిగువకు వదిలి ప్రజలను తప్పుదోవ పట్టించడం చాలా భాదకరం. మానేరు డ్యాంలో 2 టీఎంసీల నీల్వ ఉండని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. మరీ డ్యాంలో ప్రజలకు సరిపడా నీటి మట్టం ఎక్కడ ఉందో చెప్పాలి. దిగువకు నీరు వదులుతూనే డ్యాంలో సరిపడ నీరు ఉంది ప్రజలకు డోకా లేదని. ప్రభుత్వ పెద్దలు చెప్పడం హాస్యాస్పదం. ఇదెక్కడి ద్వంద నీతి అని ప్రశ్నిస్తున్నాను. మిడ్ మానేరు లో నీరు లేకుండా 3 టీఎంసీల నీరు లోయర్ మానేరు డ్యాం కు ఎక్కడి నుండి వస్తాయో చెప్పాలి. నీళ్ల పై కప్పు రాజకీయాలు చేసే పరిస్థితి మాకెవ్వరికి లేదు. నీళ్ల పై ప్రాయము రాజకీయం చేస్తున్నది ఎవరో ప్రజలకు అర్థమౌతుంది. డ్యాం ను ఖాళీ చేసి త్రాగు నీరు లేకుండా ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని ప్రశ్నిస్తున్నాను. విలీన గ్రామాలతో సహా నగరంలో 10 లక్షల జనాభా ఉందన్న విషయాన్ని మరిచిపోయి... ఎలాంటి ప్రణాళిక లేకుండా నీళ్లు దిగువకు వదిలారు. నీళ్ళు వస్తాయని ప్రజలను మభ్యపెట్టడం చాలా బాధకరం కరీంనగర్ నగర ప్రజలకు ప్రతి త్రాగు నీరు అందించాలన్నది మా డిమాండ్. అమృత్ పథకంలో ప్రజల త్రాగు నీటి కోసం వందల కోట్లు ఖర్చు చేసినం. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకంలో 279 కోట్ల రూపాయల నిధులు ఇచ్చింది. ప్రజలకు త్రాగు నీరు ఇవ్వాలని 279 కోట్లు ఖర్చు చేస్తే... డ్యాంలో నీరు లేకుండా చేయడం ఎంత దర్మార్గం అని ప్రశ్నిస్తున్నాను, ప్రతి రోజు నీరు వస్తే మహిళలు సంతోషం వ్యక్తం చేసిన పరిస్థితి. ఇలాంటి మహిళలను కష్టపెట్టడం మానుకొండి. ఉన్న సౌకర్యాలు తొలగించి... కొత్త సౌకర్యాలు కూడ కల్పించక పోవడం దారుణం. ప్రజలకు ప్రతి త్రాగు నీరు ఇచ్చేంత నీరు డ్యాంలో నిల్వ ఉంచాలి... ఆదిశగా ప్రభుత్వ పెద్దలు చర్యలు తీస్కోవాలని నగర ప్రజల పక్షాణ డిమాండ్ చేస్తున్న. గత సంవత్సరం ఏప్రిల్ లో 5 టీఎంసీలు ఉంచారు. ప్రస్తుత ప్రభుత్వం 3 టీఎంసీల కు పడగొట్టింది. త్రాగు నీరు ఎక్కడ నుండి ప్రజలకు అందిస్తారో అధికారంలో ఉన్న నాయకులు స్పష్టం చేయాలి. లా కళాశాల విషయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిల్లీలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి ని కలిసి వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. దానికి సానుకూల స్పందన వచ్చిం ది. ఇంజనీరింగ్ కళాశాల తరలింపు విషయం చాలా దారుణం. యూనివర్సిటీ పరిదిలోనే నిర్మాణం చేయడం సమంజసం.



## నిరుపేదలకు ఒక వరం..

**- దేశంలోనే విప్లవాత్మకం సన్న బియ్యం పంపిణీ..**

**- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**రామడుగు,ఏప్రిల్ 01:** రామడుగు మండలం వెదిరలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభందేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ పథకం పేదలకు ఒక వరమని, ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఇది ఒక గొప్ప అవకాశమని, ఈ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని రామడుగు మండలం వేదిర గ్రామం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు అందించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని, ఏ ప్రభుత్వం ఉన్నా సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి తీరాల్సిందేనని పేర్కొన్నారు. ఆ విధంగా పేదల కోసం పకడ్బందీగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఇందుకు నిదర్శనమే సన్నబియ్యం పథకం ప్రారంభించడమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసలు కలలో ఈ పథకం అమలు అవుతుందని ఊహించలేదని, ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఏ రాష్ట్రంలోనూ ఈ పథకం అమలు కావడం లేదని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఈ పథకం విప్లవాత్మక మైనదని, పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరని, పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారని తెలిపారు. వీటన్నింటికీ ముఖ్యమంత్రి చెక్ పెట్టాలనే ఉద్దేశంతోనే ప్రతి పేదవారి ఇంటా ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి ప్రారంభించారని చెప్పారు. ఈ పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అందాగా ఉంటామని తెలిపారు. శ్రీమంతుల ఇండ్లకే పరిమితం అయిన సన్నబియ్యాన్ని ముఖ్యమంత్రి ఆలోచన మేరకు పేదలకు పంపిణీ చేస్తున్నా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి తీరుతుందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల వారు, రైతు కూలీలు, మహిళలు, బీసీలు, దళితులకు ఆహారం పెట్టే మంచి పథకమని, ఇది నిజమైన ఆహార భద్రత పథకం అని పేర్కొన్నారు. భారతదేశం తెలంగాణ వైపు చూసేలా ఈ పథకాన్ని అమలు చేస్తామని, ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వనుందని, ఇది నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. జిల్లాలోని రేషన్ షాప్ ల ద్వారా తెల్ల కార్డుదారులకు ఇక నుంచి ప్రతి నెలా సన్న బియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తెలిపారు.వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగు తుందని, దీనికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150 కి పైగా పెంచామని పేర్కొన్నారు. పేదలందరూ సన్న బియ్యం పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కల్పిస్తుందని తెలిపారు.







## ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

**● కాపాడేందుకు విగ్రహ ప్రతిమలు**

**రామడుగు, ఏప్రిల్02:** రామడుగు మండలంలోని ఓ గ్రామంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు యత్నించగా గ్రామస్తులు అందరూ కలిసి ప్రభుత్వ భూమిలో దేవతల విగ్రహాలను గ్రామస్తులు ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వ భూమి కబ్జాకు ఎత్తించిన విషయం ఆలస్యంగా వెలులోకి వచ్చిన ఘటన జరిగింది.. వివరాలలోకి వెళితే రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీకి అనుబంధంగా ఉన్న కిష్టం పల్లి గ్రామంలో గ్రామానికి చెందిన గొల్లపల్లి లచ్చయ్య అనే వ్యక్తి కబ్జా చేసేందుకు యత్నించారు.. గ్రామంలోని 674 సర్వే నెంబర్లో తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.. ఈ భూమిని లక్ష్మీపూర్ పంప్ హౌస్ నిర్మాణం జరిగిన సమయంలో మెగా కంపెనీ ఈ భూమిలో మట్టిని పోసేందుకు ప్రభుత్వం నుండి అనుమతి పొందింది. నిర్మాణం పూర్తయిన ఇదే గ్రామానికి చెందిన లచ్చయ్య గతంలో ఇదే భూమిని కబ్జా చేసేందుకు చదును చేస్తున్న సమయంలో గ్రామస్తులు అందరూ కలిసి ఆయనను అడ్డుకున్నారు.. ఈ ఘటనలో స్థానిక పోలీస్ స్టేషన్లో గ్రామస్తులపై లచ్చయ్య ఫిర్యాదు చేయడంతో 42 మంది పై కేసులు నమోదయ్యాయి. ఈ ఘటన ఇలా ఉండగా గత నాలుగు రోజుల క్రితం గ్రామంలో మళ్లీ అదే భూమిని కబ్జా చేసేందుకు లచ్చయ్య ప్రయత్నించడంతో గ్రామస్తులంతా మూకుమ్మడిగా కలిసి అదే స్థలంలో శివలింగాల దేవతల విగ్రహాలను నెలకొల్పారు.. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం సమస్య పోలీస్ స్టేషన్ కు వెళ్లడంతో రూరల్ ట్రైన్ డీఎస్పీ స్థాయి అధికారి శుభం గ్రామానికి వచ్చి 42 మంది పై నమోదైన ఎస్సీ ఎస్టీ కేసు విచారణకు చేసినట్లు తెలుస్తోంది..

## చిరుతల రామాయణం కార్యక్రమములో పాల్గొన్న జూలపల్లి మాజీ సర్పంచ్..

**జూలపల్లి:ఏప్రిల్ 2 :** జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో నిర్వహిస్తున్న చిరుతల రామాయణం కార్యక్రమానికి హాజరైన జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహ యాదవ్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ప్రేక్షకులకు రామాయణ హితీయసాన్ని వివరించి చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసు కుంట్ల రాంగొపాల్ రెడి,వీర్ల స్వామి,అడువాల తిరుపతి,యువత, రామాయణ బృందం వారు,స్థానిక నాయకులు,పాల్గొన్నారు.



# పేదల ఆకలిని గుర్తించిన మనసున్న మా రాజు సీఎం రేవంత్ రెడ్డి

**● దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం -తెలంగాణ రాష్ట్రం**

**● సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి..**

**హనుమకొండ, ఏప్రిల్ 2:** దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని సాహసం చేసి, పేదల ఆకలి తీర్చిన మనసున్న మారాజు సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి, జాఫర్ గూడెం, రఘునాథపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి ఎన్టీ రామారావు గారు ఎలా గుర్తుండిపోయారో.... ఈ రోజు సన్న బియ్యం పంపిణీ చెస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా అదే స్థాయిలో గుర్తిండిపోతుందని అన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ మార్గల్లో రాష్ట్రం దాటి, దేశం దాటి పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించే బియ్యం పేదల కడుపు నింపాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఒక్కరికీ 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం



పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేసిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి ని గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ప్రతీ రోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాని వెల్లడించారు. కరువు మండలాలగా ఉన్న రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలకు గోదావరి జలాలు తీసుకువచ్చానని తెలిపారు. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాలువల వెంట తిరుగుతూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కాలువల నిర్మాణం, పూడికతీత, చెట్ల తొలగింపు వంటి పనులను వేగవంతం చేసి ఈ రోజు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకురాగాలిగమని అన్నారు. మరో ఏడాది కాలంలో నియోజకవర్గం లోని ప్రతీ





ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్దే నా ఏకైక ఎజెండా అని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వరకు విశ్రమించనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధన జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర..

**● పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం**

**హనుమకొండ, ఏప్రిల్ 2 :** రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యులు రాహుల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పాదయాత్ర లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తో ఇంచార్జి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - రాజేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ స్టేట్ కో- ఆర్డినేటర్ పులి అనిల్ పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి పరిరక్షణ యాత్ర ను ప్రారంభించి సుమారు 2 కిలోమీటర్ల ప్రజలకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ముఖ్య ఉదేశం ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు వారు మాట్లాడుతూ.. భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించా రన్నారు. గ్రామ మండల











స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. కానీ టిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది,ప్రజల సమాన హక్కులు, సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగ%శీ% ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. అందుకే రాజ్య%శీ%గాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ - మనందరి బాధ్యత

**● దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలి పేర్కొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ● కాట్రపల్లి, బురహాన్ పల్లి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే**

**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 2:** దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉద్దేశ్యంతో, ఏఐసీసీ మరియు పీసీసీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామం నుండి బురహాన్ పల్లి గ్రామం వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం మరియు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథులుగా హాజరై పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర కాట్రపల్లి గ్రామం నుండి భురహాన్ పల్లి వరకు కొనసాగగా, ప్రజలు, మహిళలు భారీ ఎత్తున హాజరై కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని





పరిరక్షించుకుందాంఅనే నినాదాలతో రహదారి మొత్తం మారుమోగింది. ఈ కార్యక్రమంవిజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూభారత రాజ్యాంగ అమలుకు 75



సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై బాపు, జై భీమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జి.వి రమణ....





**కరీంనగర్,ఏప్రిల్02:** కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ లోని రేషన్ షాప్ నెంబర్ 106 లో బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక బిజెపి నాయకులు జి వి రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయం నుండి నేటి వరకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత రేషన్ అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కిలో రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 40 ఖర్చుపెడుతుందన్నారు.కేంద్రం అందిస్తున్న ఐదు కిలోలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో మాత్రమే ఇస్తుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. అలాగే రేషన్ బియ్యం కోసం కేంద్రం నలభై రూపాయలు ఖర్చు చేస్తే,రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు ఖర్చు చేసి నేడు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

# జనసముద్రమైన జంతర్ మంతర్

- దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి మద్దతిచ్చిన రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు



**ఢిల్లీ, ఏప్రిల్ 2 :** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన 18 బీసీ సంఘాల సహకారంతో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ మహా ధర్నా సుమారు 2000 మందితో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీసీల కోసం చేయగలిగినంత చేస్తున్నామని, లక్ష మందితో ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల బి.సి. మంత్రులు, పార్లమెంటు సభ్యులు, తెలంగాణ ఎంపీలు, శాసనసభ్యులు, తెలంగాణ మంత్రి కొండ సురేఖ, బీసీ సంఘాల ప్రతినిధులు లతోపాటు, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ పాల్గొన్నారు.

## ప్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

**మంథని:ఏప్రిల్ 2:** మంథని మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో సమావేశం బుధవారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఏప్రిల్21/ ఏప్రిల్/2025 సికింద్రా బాద్ సీతాఫల్ మండిలో జరిగే రాష్ట్ర కమిటీ తలపెట్టిన ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమావేశానికి మంథని మండల ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. మీ యొక్క సహాయ సహకారాలు అందించ గలరని మండల కమిటీ నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు. సమావేశానికి హాజరై మీ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కండల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య,మంథని మండల మహిళ అధ్యక్షురాలు మబ్బు ఓదమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి ముస్కె ఈశ్వరమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి అక్కపాక లక్ష్మి, మంతిని సంపత్, పల్లె రాజయ్య, తాటి బుచ్చయ్య గౌడ్,ముసుకుల ప్రభాకర్ రెడ్డి, మిర్యాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## తమిళనాడు మదురై నగరంలో సిపిఎం మహాసభలు

● నాయకులు గొడుగు యాదగిరి రావు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఏప్రిల్ 2,:**తమిళనాడు మదురై నగరంలో ఈ రోజు ప్రారంభం అవుతున్నభారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అఖిలభారత మహాసభలు ప్రారంభం అవుతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో 2 -4 -20205 ఉదయం 11 గంటలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సి ఐ ఎల్, కమలానగర్ పార్టీ జిల్లా ఆఫీసు వద్ద పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది పార్టీ సీనియర్ నాయకులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా ఆఫీసు కార్యదర్శి ఎం శ్రీనివాసరావు పార్టీ జెండాను ఎగురవేశారు,శ్రీనివాస రావు మాట్లాడుతూ పార్టీ అఖిలభారత మహాసభలు భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకోవడానికి ఏప్రిల్ 2 నుండి ఇదే నెల ఆరవ తేదీ వరకు మదురైలో జరుగుతున్నాయని, అక్కడ తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తు పార్టీని ముందుకు నడిపిస్తుందని చెప్పారు. కార్యక్రమ అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ పార్టీ విడుదల చేసిన ముసాయిదాల్లో ఆత్మ విమర్శనాపూర్వకంగా రూపొందించుకొని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించిందని అన్నారు. వాటిని కూలంకషంగా చర్చించి పార్టీ నిర్ణయాలు చేస్తుందని దానికి కట్టుబడి అందరూ ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ మాట్లాడుతూ పార్టీ నిర్దేశించుకున్న కర్తవ్యాలను ఇంకా మెరుగైన విధంగా ముందుకు నడిపించడం కొరకు పార్టీ మహాసభలు దిశా నిర్దేశం చేస్తాయని, దానికి మనందరం కట్టుబడి ఉండాలని కోరారు, సీనియర్ పాత్రికేయులు గుమ్మడి హరి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో అవినీతి రహిత పార్టీ సిపిఎం పార్టీ అని ఒక నివేదికలో వచ్చిందని అన్నారు. అటువంటి గొప్ప పార్టీని బలోపేతం చేసుకుని ముందుకు నడవాలని కోరారు. మహిళా ఉద్యమ నాయకురాలు శారద మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలను ఆశయాలను విశితంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం అందరూ పార్టీ పతాకానికి రెడ్ సెల్యూట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజు, శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, వెంకట్, గద్దల నరసింహారావు, పి బి చారి, శారద, శ్రీనివాసరావు యాదగిరి రావు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభను విజయవంతం చేయండి

●ఏప్రిల్ 17న చలో ఇల్లందు ●తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ



**బయ్యారం, ఏప్రిల్ 2:** మండల కేంద్రంలో తుడుం దెబ్బ అధ్యక్షుడు అలెం కృష్ణ అధ్యక్షతన ఏప్రిల్ 17న, చలో ఇల్లందు ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభ కరపత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తునటు వంటి 30 ఆదివాసి తెగలకు న్యాయం జరగాలంటే ఎస్టీ తెగలు వర్గీకరణ జరుగుతేనే ఆదివాసీల విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా అన్ని విధాలుగా అభివృద్ధిలోకి వస్తారని తెలిపారు.తుడుం దెబ్బ ఏర్పడిన నాటి నుండి ఎస్టీ వర్గీకరణ కోసం దాదాపుగా 29 సంవత్సరాల నుండి నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని అందులో భాగంగానే 2024 ఆగస్టు 1వ,తేదీన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ,ఎస్టీలకు వర్గీకరణ చేసుకోవచ్చని ఆయా రాష్ట్రాలకు తెలుపుతూ తీర్పునివ్వడం జరిగింది. తుడుం దెబ్బ వరంగల్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, అందరి అభిప్రాయం మేరకు ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమిం చాలని డిమాండ్ తో ముందుకెళ్లాలని తీర్మానం చేయటం జరిగింది. హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వర్గీకరణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి వర్గీకరణకి తీర్మానం చేసుకోవడం జరిగింది.అన్ని తెగలకు న్యాయం జరగాలంటే ఎస్టీ తెగలలో వర్గీకరణ జరగవలసిందే అని తుడుందెబ్బ తరపున డిమాండ్ చేశారు. లంబాడీ,ఆదివాసీల ఈ వర్గీకరణ సమస్య ఇంకా సుధీర్ఘ కాలం కొనసాగితే ఆదివాసీలు అన్ని విధాలుగా నష్టపోతారని విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు భూములు కూడా కోల్పోయి నష్టపోతారని గుర్తించడం జరిగింది.అందుకని పోరాటంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాన్ని,మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసుకొని అన్ని జిల్లాల్లో సదస్సులు ఏర్పాటు చేసి,రాష్ట్ర వ్యాప్తంగా ఎటునాగారంలో సదస్సు ఏర్పాటు చేసుకొని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్టీ వర్గీకరణ కమిషన్ వేయాలని ప్రధానమైన డిమాండ్ తో ఇల్లందులో భారీ బహి రంగసభనునిర్వహించడంజరుగుతోందని,ఈబహిరంగసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సన్నబియ్యం కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీ ఫోటో పెట్టాలి

**నర్సంపేట, ఏప్రిల్ 02:** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వరంగల్ జిల్లా నర్సంపేట భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో ఉండకపోవడంపై మండిపడ్డ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బీజేపీ పార్టీ సహకారంతో అంత్యోదయ కార్డ్ ద్వారా 5 కేజీల పేద ప్రజలకు బియ్యం పంపిణీ చేశామని కేంద్ర ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత భారతీయ జనతా పార్టీకి ఉందని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు, రాజు, సందీప్, మనీష్ తదితరులు పాల్గొన్నారు



## కిలో రేషన్ బియ్యం కోసం కేంద్రం రూ.40లు ఖర్చు పెడుతుంది

● కాంగ్రెస్ సర్కార్ పెండింగ్‌లో ఉంచిన రేషన్ కార్డులను వెంటనే క్లియర్ చేయాలి

● బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**చొప్పదండి,ఏప్రిల్02:** రేషన్ షాపుల ద్వారా పేదలకు సప్లై చేస్తున్న బియ్యం పై భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోకు 40 రూపాయలు ఖర్చు పెడుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు.బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బిజెపి నాయకులుచొప్పదండి మండలంలోని రాగంపేట, ఆర్నకొండ, కొలిమికుంట, భూపాలపట్నం తదితర గ్రామాల్లోని ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులను సందర్శించి వినియోగదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాగంపేట లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నదని, ప్రతి కిలో బియ్యం పై కేంద్ర బిజెపి ప్రభుత్వం 40 రూపాయల సబ్సిడీని భరిస్తున్నదని, దీంతో తెలంగాణలో ప్రతి ఏటా రేషన్ బియ్యం పై పదివేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. బియ్యంలో 75% సబ్సిడీ ఇస్తున్న ప్రధాన మంత్రి ఫోటో లేకుండా పావలా మాత్రమే ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు వేసుకోవడం విడ్డూరమన్నారు.బియ్యం సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎవరి వాటా ఎంతెంతనో రేషన్ షాపులో రేషన్ బియ్యం తో పాటు వినియోగదారులకు ఇస్తున్న రశీదులో స్పష్టంగా పేర్కొన్నారని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 8 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వక పోవటం దారుణమని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేషన్ కార్డుల కోసం ఆందోళనలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా రేషన్ కార్డుల ఉసెత్తడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్ ఏలేటి తిరుపతిరెడ్డి,సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య ,బైరాగోని కిట్టుగౌడ్ సింగసాని మేకల కనకయ్య, మధుసూదన్ రెడ్డి,ముంజాల అశోక్,మద్ది శ్రీనివాస్,జక్కుల అంజయ్య, గుండె వెంకటేష్,ఐలయ్య ,వెంకటరమణ, ఉరడి విటల్ ,కైరి రామకృష్ణ,పులి రాజయ్య, అనిల్, గసిగంటి రవి,దుర్మట్ల గంగరాజు, మునిందర్, అయితరవేని సంపత్, గుజ్జటి కనకయ్య, భువనగిరి పోచమల్లు, వెంకటి, సందేనవేని కొమురయ్య, దాడి సురేష్, మడిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ ముందుండాలి


● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జి అబ్దుల్ అమీర్




**కరీంనగర్,ఏప్రిల్02:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో యువజన కాంగ్రెస్ ముందుండాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఇంచార్జి అబ్దుల్ అమీర్ అన్నారు. నేడు కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్ అమీర్ మరియు రాష్ట్ర కార్యదర్శి ఎరంశెట్టి వినోద్ పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలసికట్టుగా పని చేయాలన్నారు. త్వరలో జిల్లా అంతటా పర్యటిస్తామని అన్నారు. రాష్ట్ర మరియు జాతీయ నాయకత్వం ఇచ్చే ప్రతి పిలుపు లో మండల స్థాయి నుండి రాష్ట్ర కమిటీ వరకు ఉన్న అందరూ పాలుపంచుకోవాలని అన్నారు. HCU భూముల మీద ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని, సామాజిక మాధ్యమంలో చురుకుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు,ఫహద్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు కృపసాగర్, హుజురాబాద్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మానకొండూరు అధ్యక్షుడు అట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, నాగరాజు, కరీంనగర్ మండల అధ్యక్షుడు గట్టు ప్రశాంత్, నగర అధ్యక్షుడు ఉప్పరి విశాల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఓరుగంటి కిషోర్, తోర్తి అరవింద్, ఎల్లపల్లి సిద్ధార్థ్, చిన్నాల శ్రీకాంత్, వెలమ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగర, గ్రామీణ ప్రజలు సన్ రైజ్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి





**హనుమకొండ, ఏప్రిల్ 2 :** అధునాతన పరికరాలతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన వైద్య సేవలను నగర, గ్రామీణ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం హనుమకొండ సర్క్యూట్ హౌజ్ రోడ్డులోని కే ఎల్ ఎన్ రెడ్డి కాలనీలో నూతంగా ఏర్పాటు చేసిన సన్ రైజ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి నిర్వాహకులు ఆర్థోపెడిక్ డా క్టర్ మందాల రాకేష్ రెడ్డి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పుల్లూరి స్వాతీలు ముందుకు రావడం అభినందనీయం మని వారు కొనియాడారు. డాక్టర్ మందా ల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రి 24/7 కొనసాగుతుందన్నారు. ఆసుపత్రిలో ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రారంభోత్సవంలో డాక్టర్లు అనిల్ కుమార్ రెడ్డి, అఖిలేష్, అమృత,సిబ్బంది పాల్గొన్నారు


# కాంగ్రెస్ తీరు మార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్యి, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియ్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి



నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷–కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్ర




● క్రమంగా

### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,ఏప్రిల్2:** వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఎసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

## ఔదార్యంలో రతన్ టాటా టాప్

● ఆస్తిని అందరికి పంచిన తీరు అభినందనీయం

● వీలునామాలో ప్రకటించిన తీరుపై సర్వత్రా చర్చ



**న్యూఢిల్లీ,ఏప్రిల్2:** భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడించారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు–, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు.తన ప్రాణ స్నేహితుడైన మోహ్లీ మిస్త్రీక్రి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.

## 2న ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవం

**విజయవాడ,ఏప్రిల్2:** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. 2008 నుంచి దీనిని ఆచరిస్తున్నారు. ఆటిజమ్ పై 18 డిసెంబర్ 2007 న ఆమోదించిన ఒక తీర్మానం ద్వారా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించింది. ఈ వ్యాధితో బాధపడే పెద్దలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల జీవితాలను మెరుగుపరచి, వారికి తోడ్పాటును అందించడం కోసం ఈ తీర్మానాన్ని ఆమోదించారు. ఆటిజమ్ అంటే.. కొందరు పిల్లలు ఎవరితోనూ కలవకపోవటం, ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతుండటం, సరిగా మాట్లాడలేకపోతుండటం వంటి భిన్న లక్షణాలను కలిగి ఉంటే వారికి ఆటిజమ్ ఉన్నట్టు. ఆటిజమ్ భిన్న విభాగాలకు విస్తరించిన ఎదుగల సమస్య. దీన్నే పర్వేసివ్ డెవలప్‌మెంటల్ డిజార్డర్స్ అంటారు. వీరందరిలోనూ కొన్ని రకాల లక్షణాలు ప్రత్యేకంగా కనబడతాయి. కొన్ని అంశాల్లో ఎదుగుదల అస్తవ్యస్త మవుతుంది.గుర్తించేదెలా. మరీ చిన్నవయసులో.. అకారణంగా నిరంతరంగా ఏడ్వటం గంటల తరబడి స్తబ్దుగా ఉండటం.. తల్లి దగ్గరకు తీసుకుంటున్నా పెద్దగా స్పందించకపోవటం.. పరిచిత వ్యక్తులను చూడగానే నవ్వక పోవటం? తల్లిదండ్రులు రమ్మని చేతులు చాచగానే ఉత్సాహంగా ముందుకు రావాల్సిన పిల్లల్లో అలాంటి స్పందనలేవీ కనిపించకపోవటంకాస్త పెద్దవయసులో..? మిగతా పిల్లలతో కలవకపోవటం పిలిస్తే పలకకపోతుండటం.. పెరిగే కొద్దీ ఒంటరిగా ఉండటానికే ఎక్కువగా ఇష్టపడుతుండటం..మనుషుల కంటే బొమ్మలు, వస్తువుల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండటం ఎవరైనా పలకరించినా వెంటనే సమాధానం ఇవ్వకపోవటం? కళ్లలో కళ్లు పెట్టి చూడకపోతుండటం.. ముఖంలో భావోద్వేగాలేవీ చూపించకపోతుండటం స్పీచ్ థెరపీ, లాంగ్వేజ్ స్టిమ్యులేషన్:? ఒక పద్ధతి ప్రకారం ఉదయం నుంచి రాత్రి వరకూ పిల్లలతో మాట్లాడుతుండటం, సంభాషణా సామర్థ్యం పెరిగేలా చూడటం అవసరం.



# సద్దుమణిగిన వివాదం

**• హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం ఎట్టకేలకు పరిష్కారం**

హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య చెలరేగిన వివాదం ఎట్టకేలకు క్లియర్ అయింది. ఇరువర్గాల ప్రతినిధుల మధ్య భేటీలో సమస్య పరిష్కారమైంది. అసలేం జరిగిందంటేహైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య చెలరేగిన టికెట్ల వివాదం ఎట్టకేలకు పరిష్కారమైంది. కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో హెచ్‌సీఏ బెదిరిస్తోందని..ఇలా చేస్తే హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఇదే అదనుగా ఎస్ఆర్‌హెచ్ జట్టును ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది. చిలికి చిలికి గాలివానలా మారిన ఈ వివాదానికి ఇప్పుడు శుభం కార్డు పడింది. ఇవాళ హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్, బీసీసీఐ ప్రతినిధులు భేటీ అయ్యారు. ముగ్గురి మధ్య జరిగి త్రై పాక్షిక ఒప్పందం మేరకు నడుచుకునేందుకు అటు ఎస్ఆర్‌హెచ్ ఇటు హెచ్‌సీఏ ప్రతినిధులు అంగీకరించారు. దాంతో ఇకపై ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లకు ఎలాంటి ఆటంకం ఉండదు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్ దేవరాజ్ నేతృత్వంలో చర్చలు జరగగా ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు కిరణ్, శరవణన్, రోహిత్‌లు ఒప్పందాన్ని ఖరారు చేశారు. ఈ త్రై పాక్షిక ఒప్పందం ప్రకారం స్టేడియంలోని అన్ని కేటగిరీల్లో 10 శాతం టికెట్లు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. చాలా కాలంగా ఆచరిస్తూ వస్తున్నట్టే ప్రతి కేటగరీలో పాస్ విధానం కొనసాగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతిపాదించింది. ఎస్ఆర్‌హెచ్ సీఈవో షణ్ముగంతో ఫోన్ సంప్రదింపుల తరువాత 3900 కేటగరీ కాంప్లిమెంటరీ పాస్ విధానంలో ఎలాంటి మార్పులు ఉండవని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌తో ప్రొఫెషనల్‌గా పూర్తిగా సహకారం అందించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంగీకారం తెలిపింది. గతంలో నెలకున్న వివాదాలు ఇక ముగిసినట్టేనని హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ సంయుక్తంగా ప్రకటించాయి.

# రాజస్థాన్ ఖాతాలో ఎట్టకేలకో విజయం



రాజస్థాన్ రాయల్స్‌కు ఎట్టకేలకు ఓ శుభవార్త అందింది. ఐపీఎల్ 2025 లో కెప్టెన్, వికెట్ కీపర్ గా బాధ్యతలు స్వీకరించేందుకు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సంజూ శాంసన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శాంసన్ వేలికి గాయం, శస్త్రచికిత్స నుంచి కోలుకుంటున్న తర్వాత ఈ నిర్ణయం వచ్చింది. శాంసన్ ఇప్పుడు తొలిసారిగా ఐపీఎల్ 2025లో రాజస్థాన్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ఈ సమయంలో, ఏప్రిల్ 5న పంజాబ్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో అతను జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో మొదటి మూడు మ్యాచ్‌లకు శాంసన్ బ్యాట్స్‌మన్‌గా ఆడేందుకు మాత్రమే అనుమతి ఉంది. ఈ కాలంలో, అతను వికెట్ కీపింగ్, కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో శాంసన్ కేవలం ఒక ఆటగాడిగా మాత్రమే మ్యాచ్ ఆడుతున్నాడు. ఇంతలో, రియాన్ పరాగ్‌ను జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. కానీ, ఇప్పుడు శాంసన్ ఎన్‌సీఏ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించాడు. అతను ఇకపై రాయల్స్ తరపున వికెట్ కీపింగ్‌తో పాటు కెప్టెన్‌గా కనిపించేందుకు రెడీ య్యాడు.ఇంపాక్ట్ ప్లేయర్‌గా, శాంసన్ బ్యాట్‌తో బాగా రాణించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 66 పరుగులు, కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 13 పరుగులు, చెన్నై సూపర్ కింగ్స్‌పై 20 పరుగులు చేశాడు. శాంసన్ లేనప్పుడు, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపట్టాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శాంసన్ ఐపీఎల్‌లో 4500 పరుగులు పూర్తి చేశాడు. దీంతో ఐపీఎల్‌లో 14వ ఆటగాడిగా నిలిచాడు. శాంసన్ 2013లో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు అతను 171 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్ గురించి చెప్పాలంటే, రాయల్స్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆ జట్టు మొదటి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఆ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్‌పై గెలిచింది. శాంసన్ కెప్టెన్‌గా ఆడితే జట్టు వ్యూహంలో ఖచ్చితంగా తేడా ఉంటుందని అంతా భావిస్తున్నారు.

# అనికేత్ వర్మకు హార్దిక్ స్ఫూర్తి

2025 ఐపీఎల్?లో సన్?రైజర్స్? హైదరాబాద్? జట్టు నుంచి యంగ్ ప్లేయర్? అనికేత్ వర్మ వెలుగులోకి వచ్చాడు. ఈ 23ఏళ్ల కుర్రాడు అదిరే ఆటతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. రీసెంట్?గా దిల్లీ క్యాపిటల్స్?పై అనికేత్ 41బంతుల్లోనే 74 పరుగులు చేసి ఔరా అనిపించాడు. అంతకుముందు లఖ్?నవూపై 276 స్ట్రైక్?రేట్?తో విరుచుకుపడ్డాడు. దీంతో ఒక్కసారిగా అనికేత్?కు ఫుల్ క్రేజ్ వచ్చింది. అయితే స్టార్ ప్లేయర్ హార్దిక్ పాండ్య అతడికి స్ఫూర్తిగా నిలిచాడని అనికేత్ అంకుల్ అమిత్ వర్మ వెల్లడించారు. తాను నాలుగేళ్లపాటు మ్యాగీ న్యూడిల్స్ తినే క్రికెట్ ప్రాక్టీస్‌కు వెళ్లినట్లు హార్దిక్? గతంలో పలు ఇంటర్వ్యూల్లో చెప్పాడు. ఇంటర్వ్యూల్లో హార్దిక్? మాటలు విన్న అనికేత్ కెరీర్‌ను సీరియస్‌గా తీసుకొని ప్రిపేర్ అయినట్లు అమిత్ పేర్కొన్నారు.'అనికేత్‌కు 14ఏళ్లు ఉన్నప్పుడు, ఈ న్యూస్ పేపర్‌లో ఓ వార్త చదివాను. ఓరోజు అకాడమీకి వెళ్తున్నప్పుడు అదే స్టోరీని అనికేత్‌కు చెప్పా. అప్పుడే అనికేత్‌లో ఆట పట్ల ప్యాషన్, పరుగుల దాహాన్ని నేను గమనించాను. కీలక ఆటగాడిగా మారతాడని అప్పుడే భావించా. ఒకసారి స్టేడియం చేరుకున్నాక, నా పాదాలను తాకిన అనికేత్ 'కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొస్తున్నా' అని చెప్పాడు. అప్పుడు నేను నవ్వాను. కానీ, అతడు మాత్రం సీరియస్‌గా తీసుకున్నాడు. హార్దిక్ పాండ్య ఐపీఎల్‌లోకి డెబ్యూ చేసిన తర్వాత జాతీయ జట్టులోకి వచ్చాడు. అలాగే ఏదొక రోజు అనికేత్ కూడా ఆ స్థాయికి చేరతాడని అనుకుంటున్నాను' అని అమిత్ వెల్లడించారు. కాగా, ఉత్తర్?ప్రదేశ్? ఝాన్సీకి చెందిన అనికేత్ మధ్యప్రదేశ్? తరఫున దేశవాళీ క్రికెట్ ఆడాడు. ఐపీఎల్?లోకి రాకముందు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడాడు. మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్- %వ్రూూ% 200పైగా స్ట్రైక్?రేట్?తో బ్యాటింగ్ చేసి అనికేత్ ఔరా అనిపించాడు. భోపాల్ లెపార్డ్స్? తరఫున ప్రాతినిధ్యం వహించిన ఈ కుర్రాడు 32 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. ఇలా వెలుగులోకి వచ్చిన అనికేత్?ను సన్?రైజర్స్ గతేడాది జరిగిన మెగా వేలంలో? రూ.30లక్షల బేస్? ప్రైస్?కు కొనుగోలు చేసింది.

# ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌కు హగ్‌తో ఆకాశానికెత్తిన ప్రీతిజింటా



ఐపీఎల్ 2025 లో భాగంగా 13వ మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ మధ్య జరిగింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన లక్నో టీం 172 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ తన తుఫాన్ ఇన్నింగ్స్‌తో లక్నో బౌలర్లపై విధ్వంసం సృష్టించాడు. అతను కేవలం 34 బంతుల్లో 202 స్ట్రైక్ రేట్‌తో 69 పరుగులు చేశాడు. ఈ సమయంలో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఒక ఫోర్ కొట్టడం అందరికీ లగాన్ సినిమాను గుర్తు చేసింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఇన్నింగ్స్ మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇది మాత్రమే కాదు, ఈ ఇన్నింగ్స్‌లో, ప్రభ్‌సిమ్రాన్ లక్నోలో అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ సాధించిన రికార్డును కూడా సృష్టించాడు. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతిజింటా నుంచి ఓ హగ్ కూడా అందుకున్నాడు. దీంతో ఈ ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. పంజాబ్ కింగ్స్ తరపున ఇన్నింగ్స్ ప్రారంభించిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ మొదటి ఓవర్లోనే 1 ఫోర్, 1 సిక్స్ కొట్టడం ద్వారా తన వైఖరి ఏంటో చూపించాడు. ఆ తరువాత ఏమాత్రం ఆగలేదు. సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు. ఈ విధంగా అతను కేవలం 23 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో అతను లక్నో మైదానంలో అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ సాధించిన రికార్డును కూడా సృష్టించాడు. అంతకుముందు ఈ రికార్డు ఎకానా స్టేడియంలో 27 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన సునీల్ నరైన్ పేరిట ఉంది. హాఫ్ సెంచరీ తర్వాత కూడా ప్రభ్‌సిమ్రాన్ ఆగలేదు. కానీ, 11వ ఓవర్‌లో 69 పరుగులు చేసిన తర్వాత దిగ్వేష్ సింగ్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌లో ప్రభ్‌సిమ్రాన్ 3 సిక్సర్లు, 9 ఫోర్లు కొట్టాడు. వాటిలో అచ్చం లగాన్ సినిమాలో లాగా ఒక ఫోర్ ఉండడం గమనార్హం. నిజానికి, 8వ ఓవర్లో అతను రవి బిష్ణోయ్ వేసిన బంతికి ఆఫ్ స్టంప్ వైపు షఫుల్ అయ్యాడు. ఆ తర్వాత బిష్ణోయ్ అదే లైన్‌లో ఫుల్ టాస్ వేశాడు. దానిపై ప్రభ్‌సిమ్రాన్ సులభంగా స్కూప్ షాట్ ఆడి ఫోర్ కొట్టాడు. ఈ షాట్ లగాన్ సినిమా లాగానే ఉంది. వ్యాఖ్యాతలు కూడా దీనిని ప్రస్తావించారు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ తరపున ప్రభ్‌సిమ్రాన్ సింగ్ అతిపెద్ద హీరోగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్ జట్టు విజయాన్ని ఎంతో ఈజీ చేసింది. 172 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కేవలం 98 బంతుల్లోనే ఛేదించింది. అయితే, ఇదంతా ప్రీతి జింటా ఆత్మవిశ్వాసం ఫలితమే. అయితే, జట్టు ఓనర్ ప్రీతి జింటా మాత్రం అతనిపై నమ్మకం వ్యక్తం చేసి వరుసగా 6 సీజన్ల పాటు అతనిని జట్టులో ఉంచింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీ దిగ్గజాలను విడుదల చేసింది. కానీ, ప్రీతి జింటా అతన్ని రూ. 4 కోట్ల ధరకు రిటైన్ చేసుకుంది. నేడు ప్రభ్‌సిమ్రాన్ ఆమె నమ్మకాన్ని నిలబెట్టాడు. దీంతో ప్రీతిజింటా హగ్‌తో విషెస్ తెలిపింది.

# ముంబై ఇండియన్స్ బస్సులో హల్‌చల్ చేసిన జాస్మిన్ వాలియా



జాస్మిన్ వాలియా రోజ్..ఇప్పుడు క్రికెట్ వీధుల్లో ఈ పేరే చర్చనీయాంశమౌతోంది. ప్రముఖ బ్రిటీష్ రియాలిటీ షో ది ఓన్లీ వే ఈజ్ ఎస్సెక్స్ ఫేమ్ అయిన జాస్మిన్ ఇటీవల టీమ్ ఇండియా క్రికెటర్, ముంబై ఇండియన్స్ సారధి హార్దిక్ పాండ్యాతో చెట్టపట్టాలేసుకుని తిరుగుతోంది. ముంబై ఇండియన్ సారధి హార్దిక్ పాండ్యా కొత్త గర్ల్ ఫ్రెండ్ ఇప్పుడు నాయిస్ క్రియేట్ చేస్తోంది. ఐపీఎల్ మ్యాచ్‌లలో సందడి చేస్తోంది. హార్దిక్ పాండ్యా ఎక్కడ ఆడుతుంటే అక్కడికి వాలిపోతోంది. నిన్న సోమవారం జరిగిన కేకేఆర్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్‌లో తళుక్కుమంది. అంతేకాకుండా కేకేఆర్ జట్టుపై విజయం తరువాత ఆ టీమ్ బస్సులో ప్రత్యక్షమైంది. స్టాండ్స్ నుంచి ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు సపోర్ట్ చేస్తూ చిల్ చేసింది. దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ 2025 లో కూడా జాస్మిన్ వాలియా ఫోటోలు, వీడియో తొలిసారిగా సోషల్ మీడియాలో వైర్ అయ్యాయి. స్ట్రైప్డ్ షర్ట్, నెర్డీ గ్లాస్‌లో హల్‌చల్ చేయడంతో ఇద్దరి మధ్య బంధంపై వస్తున్న పుకార్లకు బలం చేకూరింది. ఇద్దరూ తమ తమ సోషల్ మీడియా వేదికల్లో ఒకే రకమైన ఫోటోలు షేర్ చేయడాన్ని గమనించిన ఫ్యాన్స్ పుకార్లు ప్రారంభించారు. ఇద్దరూ గ్రీస్‌లో వెకేషన్ గడిపారనే వార్తలు కూడా వచ్చాయి. ఈ ఇద్దరూ షేర్ చేసిన ఫోటోల్లో బ్యాక్‌డ్రాప్ గ్రీస్ నేపథ్యం ఉండటం దీనికి కారణం. గత ఏడాది 2024 జూలైలో విడిపోతున్నట్టుగా హార్దిక్ పాండ్యా, నతాషా స్టాన్ కోవిక్ ప్రకటించాక హార్దిక్ వర్సెస్ జాస్మిన్ బంధంపై పుకార్లు మొదలయ్యాయి. నాలుగేళ్లు కలిసి ఉన్న తరువాత ఇద్దరూ అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని, కలిసి ఉండాలని చాలా ప్రయత్నించినా సాధ్యం కాలేదని ఇది కఠిన నిర్ణయమైనా తప్పడం లేదని ఇద్దరూ ప్రకటించారు. ఇప్పుడు హార్దిక్ పాండ్యాతో తిరుగుతున్నట్టుగా భావిస్తున్న కొత్త గర్ల్ ఫ్రెండ్ జాస్మిన్ వాలియా రోజ్ తమ బంధాన్ని క్లియర్ చేసేసింది. కేకేఆర్ జట్టుపై విజయం తరువాత ముంబై ఇండియన్స్ టీమ్ బస్ ఎక్కి హల్‌చల్ చేసింది. జాస్మిన్ వాలియా రోజ్ బ్రిటీష్ రియాలిటీ షో ది ఓన్లీ వే ఈజ్ ఎస్సెక్స్‌తో ఫేమ్ తెచ్చుకుంది. 2017లో హిట్ అయిన బోమ్ డిగ్గీ విత్ జాక్ నైట్ పాటతో ప్రాచుర్యం పొందింది. బిగ్‌బాస్ 13 ఫైనలిస్ట్ ఆసిమ్ రియాజ్‌తో కలిసి 202లో నైట్స్ ఎన్ ఫైట్స్ మ్యూజిక్ వీడియో విడుదల చేసింది.

# పంత్‌పై గోయెంకా సీరియస్

**• పంజాబ్ చేతిలో ఘోర ఓటమితో చురకలు**



మంగళవారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో జరిగిన మ్యాచ్?లో పంజాబ్ కింగ్స్? 8 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో ప్రస్తుత సీజన్?లో పంజాబ్ వరుసగా రెండో విజయం నమోదు చేయగా, లఖ్?నవూకు మూడు మ్యాచ్?ల్లో రెండో ఓటమి. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం లఖ్?నవూ కెప్టెన్ రిషభ్? పంత్ ఆ ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గోయెంకా మధ్య సంభాషణ వైరల్‌గా మారింది. ఈ ఇద్దరి మధ్య చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్?గా మారింది. తాజా ఓటమి తర్వాత పంత్? పట్ల సంజీవ్ అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంత్?ను మైదానంలో అందరిముందే జట్టు ఓటమికి గల కారణాలు అడిగినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోల్లో కనిపిస్తోంది. దీంతో లఖ్?నవూ ప్రదర్శన పట్ల సంజీవ్ సంతృప్తిగా లేరని, అందకే పంత్?ను సీరియస్ మందలించారని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అంతేకాకుండా అతడనికి బాగా తిట్టి ఉంటాడని అభిప్రాయపడుతున్నారు.అయితే జట్టు ఓటమి పట్ల సంజీవ్ ఇలా ప్రవర్తించడం కొత్తేమీ కాదు. గతేడాది సన్?రైజర్స్? హైదరాబాద్?తో లఖ్?నవూ ఓడిన తర్వాత అప్పటి కెప్టెన్ రాహుల్? పట్ల కూడా సంజీవ్ ఇలాగే ప్రవర్తించారు. మైదానంలో అందరిముందే రాహుల్?పై కోపం ప్రదర్శించారు. అప్పట్లో ఈ వీడియో ఫుల్ వైరల్ అయ్యింది. తాజాగా మరోసారి తమ కెప్టెన్?తో ఇలా సీరియస్?గా మాట్లాడడం వల్ల 'అప్పటి సీన్ రీ క్రియేషన్ చేశారు' అంటు నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు.

# రెండో సినిమా ప్రకటించిన నీహారిక

## సంగీత్ శోభన్‌తో తదుపరి చిత్రానికి రెడీ

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ–కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు– ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు. గతంలో ఈ ముగ్గురు కలిసి అద్భుతాలు చేయగా, ఇప్పుడు ఫీచర్ ఫిల్మ్ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసేందుకు రెడీ అయ్యారు. ఈ ప్రాజెక్ట్‌కి మానస శర్మ కథను అందించగా మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు



# చిరంజీవితో నాని సినిమా

## • అంచాలను పెంచిన ప్రకటన

నేచురల్ స్టార్ నాని ఇప్పుడు హీరోగా కన్నా నిర్మాతగానే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. కారణం ఆయన చేసే ప్రతి సినిమా కూడా సూపర్ హిట్ అవుతుంది. రీసెంట్‌గా కోర్ట్ అనే సినిమాతో పెద్ద విజయం సాధించారు. ఈ క్రమంలో నాని అంటే మంచి సినిమాలు చేస్తాడని ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు, కూడా ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతం నాని శైలేష్ కొలను దర్శకత్వంలో సొంత బ్యానర్ లో హిట్3 సినిమా చేస్తున్నాడు. అలానే ది ప్యారడైజ్ అనే చిత్రంలోను నటిస్తున్నాడు. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాని తన ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు.త్వరలో దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ ప్రాజెక్ట్ చేయనుండగా, దీనికి నాని సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు బాగా ఉన్నాయి. అందుకు కారణం ఈసారి మళ్లీ రక్తం పారాల్సిందే అంటూ శ్రీకాంత్ చాలా వయెలెంట్ సినిమా చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీని గురించి తాజా ఇంటర్వ్యూలో నాని మాట్లాడుతూ.. చిరంజీవి గారు అనగానే డ్యాన్స్, యాక్షన్ అని మనం ఒక అభిప్రాయానికి వచ్చేశాం..కానీ ఆయన అంతకుమించి.. చిరంజీవి కేవలం అది మాత్రమే కాదు.. ఆయన్ని ప్రతి ఫ్యామిలీలో ఒక మెంబర్‌గా భావిస్తాం.. కానీ ఆ విషయాన్ని మనం మర్చిపోయి వేరే దేనిపైన ఫోకస్ చేస్తున్నాం. ఇప్పుడు శ్రీకాంత్ మ్యాడ్‌నెస్‌ని చిరంజీవి గారి సినిమా అంటే అది చాలా సూపర్ కాంబో.. అసలు నా లైఫ్‌లో చిరంజీవి గారి లాంటి స్థాయి వ్యక్తిని పెట్టి నేను ఓ సినిమా తీస్తానని ఎప్పుడూ ఊహించలేదు.. కానీ అనుకోకుండా ఇది కుదిరింది.. ఇది గొప్ప బాధ్యతగా భావిస్తున్నా.. ఖచ్చితంగా ది బెస్ట్ ఇస్తాం అంటూ నాని కామెంట్స్ చేశారు. ప్రస్తుతం నాని చేసిన కామెంట్స్‌తో మూవీపై అంచనాలు అమాంతం పెరిగాయి. నాని, చిరంజీవికి ఈ ప్రాజెక్ట్ మెమోరబుల్‌గా ఉండడం ఖాయమని అంటున్నారు.. ఈ వచ్చే ఏడాది ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.




# చిరంజీవితో వినూత్నంగా వీడియో



చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మెగా 157–వర్కింగ్ –టైటిల్ ఉగాది నాడు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన విషయం తెలిసిందే. చిరంజీవి కెరీర్‌లోని ఐకానిక్ పాత్రలనూ, చిత్రబృందాన్ని పరిచయం చేస్తూ వినూత్నమైన వీడియోను మంగళవారం అనిల్ రావిపూడి విడుదల చేశారు. వీడియో ప్రారంభంలో దర్శకత్వ విభాగం సభ్యులు చిరంజీవి పంచబోయే వినోదాన్ని చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో మాస్టర్ పాటపాడుతూ ఎంట్రీ– ఇవ్వగా, చిరంజీవి 'గోదారి గట్టు–' పాట నుంచి కొన్ని లైన్లు ఆలపించి ఎంటర్‌టైన్ చేశారు. ఇలా సాంకేతిక వర్గాన్ని పరిచయం చేస్తూ సగిన వీడియ మెగా అభిమానుల్లో జోష్ నింపింది.

# అద్భుత చిత్రరాజం..ఆదిత్య 369



అప్పట్లో ఆదిత్య–369 అద్భుత విజయం సాధించింది. అంతేకాదు మంచి సినిమాగా నిలిచింది.దర్శకుడు సింగీతం ఖాతాలో హిట్ పడింది. ఆయన ప్రతిభన్ మరోమరాఉ చాటింది. ఈ సినిమా గురించి ... ఇదేం నేపథ్యంఅని అప్పట్లో చాలామంది సందేహిం చారు. సినిమా విడుదలై, ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు. దాదాపు 34 ఏళ్ల క్రితం తెరకెక్కిన ఈ సినిమా అధునాతన సాంకేతిక విలువలతో ఈ నెల 4న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు నాటి విశేషాలు పంచుకున్నారు. హాలీవుడ్ మూవీ 'బ్యాక్ టు– ది ఫ్యూచర్' స్ఫూర్తితో 'ఆదిత్య 369' తీశానని అనడాన్ని తిప్పికొట్టారు. ది టైమ్ మిషన్' నవలను తాను కాలేజీ రోజుల్లోనే చదివానని, అందులోని ఆసక్తికర అంశాల గురించి స్నేహితులతో చర్చించేవాడిని. డైరెక్టర్‌ని అయిన తర్వాత ఆ కాన్సెప్టుతో సినిమా చేస్తే బాగుంటుందనిపించింది. ఓ సారి విమాన ప్రయాణం చేస్తుండగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో నా ఆలోచన చెప్పా. ఎంతో ఉత్సాహం చూపిన ఆయన 'ఐడియా బాగుంది. తప్పకుండా చేద్దాం' అని అన్నారు. ఇద్దరు ముగ్గురు ప్రముఖ నిర్మాతలకు ఆయనే ఈ కథ వినిపించారు. కానీ, వారికి సైన్స్ ఫిక్షన్ కాన్సెప్టు అర్థం కాలేదు. ఇదేదో ఫాంటసీ సినిమా అనుకున్నారు. కథపై నమ్మకం ఉన్న ఎస్పీబీ పట్టు వదలకుండా.. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్‌ను సంప్రదించారు. ఆయనకు బాగా నచ్చడంతో సినిమా పట్టాలెక్కింది. హీరో పాత్రకు ముందు నుంచీ బాలకృష్ణనే అనుకున్నాం. స్టోరీ విన్న వెంటనే ఆయన నటించేందుకు అంగీకరించారు. హీరోయిన్‌గా విజయశాంతి బాగుంటుందని కృష్ణప్రసాద్, బాలకృష్ణ అనుకున్నారు. డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆమె నటించలేకపోయారు. ఓ దర్శకుడు మోహిని గురించి చెప్పగా.. ఆడిషన్ చేసి కథానాయికగా ఆమెను ఎంపిక చేశాం. బాలీవుడ్ నటుడు టీనూఆనంద్‌ను ప్రొఫెసర్ పాత్రకు తీసుకున్నామని అన్నారు. టైటిల్ విషయంలో కృష్ణప్రసాద్ ఏమైనా అనుకుని ఉండొచ్చుగానీ నేను ముందు నుంచీ 'ఆదిత్య' పేరునే ఫిక్స్ అయ్యా. అలా 'ఆదిత్య 369' అయిందని సింగీతం వివరించారు.

# ఆలియా భట్‌తో పోల్చకండి ప్లీజ్....

## • నటి షాలినీ పాండే వెల్లడి

బాలీవుడ్ నటి అలియాభట్‌తో తనని పోల్చి చూడటంపై తనకు ఏమాత్రం నచ్చలేదని నటి షాలినీ పాండే అన్నారు. తనని తనలా గుర్తిస్తే చాలని ఓఇంటర్వ్యూలో చెప్పారు. ప్రేక్షకులు నన్నెంతగానో ప్రేమిస్తున్నారు. వారి ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. కొంతమంది నన్ను నటి అలియాభట్‌తో పోలుస్తూ తమ ప్రేమను తెలియజేస్తున్నారు. మనకు ఇండస్ట్రీలో ఇప్పటికే ఒక అలియా ఉన్నారు. కాబట్టి, ఆమెలా మరొకరు అవసరం లేదు. ఆమెలా ఉండాలని వేరొకరు అనుకోరు. ఎందుకంటే, ఆమె అద్భుతమైన నటి. సినిమాల్లోనే కాదు. నిజ జీవితంలోనూ ఆమె ఎంతో ఉన్నతంగా ఉంటారు. నేను కూడా ఆమె నుంచి ఎంతో స్ఫూర్తి పొందుతుంటానని అన్నారు. నాకంటూ ఒక గుర్తింపు తెచ్చుకో వాలనేది నా ఉద్దేశం అని షాలినీ పాండే తెలిపారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి'తో ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో సినిమాలు, సిరీస్‌లు చేస్తున్నారు. షాలినీ పాండే ఇటీవల నటించిన వెబ్‌సిరీస్ 'డబ్బా కార్టెల్'. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.



# ప్రముఖ నటుడు కన్నుమూత..

# విషాదంలో ఫ్యాన్స్

లాస్ ఎంజిల్స్: ప్రముఖ హాలీవుడ్ నటుడు వాల్ కిల్మెర్(65) కన్నుమూశారు. గత కొంతకాలంగా గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన మంగళవారం న్యూమోనియాతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కూతురు మెర్సిడీస్ ధృవీకరించారు. 1986లో వచ్చిన టాప్‌గన్ అనే సినిమాతో ఆయనకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత 1995లో వచ్చిన 'బ్యాట్‌మెన్ ఫరెవర్' చిత్రంలో బ్రూస్ వేన్(బ్యాట్‌మ్యాన్) పాత్రలో నటించిన ఆయన సినీ ప్రేక్షకుల మనస్సులో చెరగని ముద్ర వేశారు.1959 డిసెంబర్ 31వ తేదీన జన్మించిన వాల్ కిల్మెర్ హాలీవుడ్ ప్రొఫెనల్ స్కూల్, జూలియార్డ్ స్కూలో శిక్షణ తీసుకున్నారు. పలు యానిమేటడ్ చిత్రాలకు ఆయన డబ్బింగ్ కూడా చెప్పారు. ఆ తర్వాత నటనలోకి వచ్చారు. టోంబ్ స్టోన్, ట్రూ రొమాన్స్, హిట్, ద గోస్ట్ అండ్ ద డార్క్‌నెస్ తదితర చిత్రాల్లో కూడా నటించి కిల్మెర్.. ప్రేక్షకులను అలరించారు. ఆయనకు వాహల్లేతో 1988లో వివాహం జరిగింది. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో 1996లో విడాకులు తీసుకున్నారు. వీరికి కూతురు మెర్సిడీస్, కుమారుడు జాక్ ఉన్నారు. కిల్మెర్ నటించిన చివరి చిత్రం 'టాప్ గన్ మావరిక్' మంచి విజయాన్ని సాధించింది. వాల్ కిల్మెర్ మృతితో ఆయన అభిమానులు విషాదంలో మునిగిపోయారు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656